సాక్షి 24|7

కామారెడ్డి

గురువారం 24-8-2017

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపండి

రసాయనాలతో తయారుచేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తు న్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి, సెల్ఫీ దిగి మాకు పంపించండి. మీ పేరు, చిరునామా పేర్కొనండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం ప్రచురిస్తాం.

90102 00539 మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.



ప్రాజెక్టు కట్టాలె

బీడు భూముల్లో సిరులు పండాలె

- భూ నిర్వాసితులకూ న్యాయం జరగాలె
- 'కాళేశ్వరం' ప్రజాభిప్రాయ సేకరణలో ఏకాభిప్రాయం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్, విపక్ష పార్టీలు, రైతులు
- దివంగత సీఎం వైఎస్సార్‌ను గుర్తు చేసిన కాంగ్రెస్ నేతలు

సమావేశంలో పాల్గొన్న జెడ్పీచైర్మన్, ఎమ్మెల్యే, డీసీఎంఎస్ చైర్మన్, అధికారులు



“ దశాబ్దాలుగా సాగునీటి కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్న జిల్లా రైతాంగానికి మేలు చేకూర్చే కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి. బీడు భూములకు సాగు కళ తేవాలి. రైతన్న ఇంట సిరులు పండేలా చూడాలి. ప్రాజెక్టు నిర్మాణంతో భూములు కోల్పోయే రైతాంగానికి న్యాయం చేయాలి. ”

కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులపై బుధవారం కామారెడ్డిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, రైతుల అభిప్రాయమిది. 75 మంది మాట్లాడగా.. అందరూ ప్రాజెక్టు నిర్మించాలని కోరారు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు.

– సాక్షి, కామారెడ్డి

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..



ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు

జిల్లాకు ఎంతో ప్రయోజనం..



గోదావరి నదిపై కాళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, వరదకాలువ గుండా 60 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీలోకి ఎత్తిపోయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్సారెస్పీ నుంచి మాసానిచెరువు, కొండంచెరువు, భూంపల్లి రిజర్వాయర్ వరకు తీసుకువచ్చి అక్కడి నుంచి కుడి, ఎడమ కాలువలు, రిడ్జ్ కాలువల ద్వారా మోతె, కాటెవాడి, తిమ్మక్‌పల్లి, దంతేపల్లి, కాచాపూర్, ధర్మారావుపేట రిజర్వాయర్లను నింపుతాం. ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 1.84 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. భూములు కోల్పోయే రైతులకు 2013 భూసేకరణ చట్టానికి అనుగుణంగా పరిహారం ఇస్తాం. ప్రాజెక్టు విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు.

– సత్యనారాయణ, కలెక్టర్

వైఎస్సార్ కల నెరవేరినట్లే..



ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 22వ ప్యాకేజీకి దివంగత సీఎం వైఎస్సార్ కామారెడ్డిలో శంకుస్థాపన చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రీడిజైన్ అని చెప్పినా.. చివరకు అప్పటి నమూనానే ఆమోదించింది. మండలి విపక్ష నేత షబ్బీర్‌అలీ 22వ ప్యాకేజీ కోసం పాదయాత్ర కూడా చేశారు. సీఎం కేసీఆర్‌తోనూ పలుమార్లు చర్చించారు. ప్రాజెక్టు నిర్మించడం వల్ల వైఎస్సార్ కల నెరవేరినట్టే. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వానికి సహకరిస్తాం. అయితే రైతులకు తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలి. మా ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రస్తుత ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– ఎడ్ల రాజిరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్

మినీ FOCUS

జీఎస్టీలోకి మారలేదా?

- వివరాలు 11లో▸

చెరువులకు జలకళ!

ఇటీవల కురిసిన వర్షాలతో చెరువుల్లోకి కొత్త నీరు వచ్చి చేరింది. కొన్ని అలుగులు పారాయి. చాలా చెరువులు పావుశాతమే నిండాయి. మరిన్ని భారీ వర్షాలు కురిస్తేనే రబీపై భరోసా ఏర్పడుతుంది. -సాక్షి, కామారెడ్డి - 2లో▸

కరెంటు.. త్వరలో ప్రీపెయిడ్

- రీచార్జి చేస్తేనే విద్యుత్ సరఫరా
- జిల్లాలో 3.47 లక్షల విద్యుత్ కనెక్షన్లు
- ముందుగా ప్రభుత్వ కార్యాలయాలలో..
- కేటగిరి-2, 3, 7లలో మీటర్ల బిగింపు
- సర్కిల్‌కు చేరిన 2,700 మీటర్లు
- విద్యుత్ శాఖపై తగ్గనున్న భారం

మొబైల్ ఫోన్‌లలో బ్యాలెన్స్ ఉంటేనే అవతలి వ్యక్తికి ఫోన్ చేయగలం. బ్యాలెన్స్ అయిపోతే అవుట్‌గోయింగ్ కాల్స్ చేయలేం. రీచార్జి చేసుకోవాల్సిందే.. సెల్‌ఫోన్ కంపెనీలు అమలు చేస్తున్న ఈ ప్రీపెయిడ్ విధానాన్ని విద్యుత్ శాఖ అమలు చేయాలని నిర్ణయించింది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రీపెయిడ్ మీటర్లను బిగించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇప్పటికే 2,700 ప్రీపెయిడ్ మీటర్లు స్టోర్‌కు చేరాయి.

– ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి)

- వివరాలు 2లో▸



ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్

కేటగిరీల వారీగా బిగించాల్సిన మీటర్లు ఇలా...

కేటగిరి- 2	1,931
కేటగిరి- 3	77
కేటగిరి- 7	1,951

జలకళ!

జిల్లాలో చెరువులు	:	1,724
అలుగులు పారినవి	:	2
దాదాపు నిండినవి	:	14
సగానికిపైగా నిండినవి	:	135
సగం నీరున్నవి	:	327
పావుశాతం నీరు చేరినవి	:	1,246

ఖరీఫ్‌లో పంటల సాగు ఇలా..
పంట సాగు విస్తీర్ణం(ఎకరాల్లో)

సోయాబీన్	:	1,02,776
వరి	:	71,635
మక్క	:	63,226
పత్తి	:	48,736
పెసర	:	15,092
మినుములు	:	15,215
కంది	:	8,980


కళకళలాడుతున్న బాన్సువాడ కల్కిచెరువు

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జలాశయాలు కొత్తకళను సంతరించుకుంటున్నాయి. కొత్త నీటి చేరికతో జలకళతో ఉట్టిపడుతున్నాయి. మొన్నటి వరకు వెలవెలబోయినట్లున్న చెరువులు కళకళలాడుతుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఖరీఫ్ పంటలు చేయిజారుతున్న సమయంలో వరుణుడు కరుణించడంతో పంటలు కుదురుకుంటున్నాయి. అయితే మరిన్ని వర్షాలు పడితేనే రబీకి భరోసా..

- భారీ వర్షాలతో చెరువుల్లోకి చేరిన నీరు
- మరిన్ని వర్షాలు కురిస్తే నిండనున్న జలాశయాలు
- భూగర్భ జలాలు వృద్ధిచెందితేనే రబీకి భరోసా

సాక్షి, కామారెడ్డి: జిల్లాలో 1,724 చెరువులు ఉండగా, రెండు చెరువులు అలుగులు పారాయి. 14 చెరువులు దాదాపు నిండాయి. 135 చెరువుల్లోకి సగానికిపైగా నీరు చేరింది. 327 చెరువుల్లో దాదాపు సగం మేర నీరు నిండింది. 1,246 చెరువుల్లో దాదాపు పావు శాతం మేర నీరుంది. ఇది నీటిపారుదల శాఖ అధికారుల లెక్క.

ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలో దాదాపు సాధారణ వర్షపాతం నమోదైంది. కొన్ని మండలాల్లో సాధారణానికి మించి వర్షాలు కురిశాయి. లింగంపేట మండలంలో 689 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 763.9 మి.మీ. వర్షం కురిసింది. దోమకొండలో 569.9 మి.మీ. వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. 775.05 మి.మీటర్ల వర్షంపడింది. చాలా మండలాల్లో సాధారణ వర్షపాతానికి అటుఇటుగా వానలు కురిశాయి.

మరో భారీ వర్షం కురిస్తేనే..

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో జలాశయాల్లోకి కొంతమేర నీరు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికీ రబీకి మాత్రం పూర్తి భరోసా లభించలేదు. మరో భారీ వర్షం కురిస్తేనే చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరిగే అవకాశాలుంటాయి. జిల్లాలో గతేడాది సెప్టెంబర్ మాసంలో ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండినప్పటికీ నీరు ఎక్కువ కాలం నిలువలేదు. భూగర్భజలాలు త్వరగానే ఇంకిపోయాయి. ఈసారి అందుకు భిన్నంగా అప్పుడప్పుడు భారీవర్షాలు కురుస్తుండడంతో భూగర్భజలాలు వృద్ధి చెందే అవకాశం ఉంది. ప్రస్తుతం నేలంతా తడిసిముద్దయ్యింది. ఇప్పుడు రాలే ప్రతి చినుకు చెరువులు, కుంటల్లోకి చేరనుంది. వరుణుడు కరుణించి మరిన్ని వర్షాలను కురిపిస్తే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని రైతులు ఆశతో ఉన్నారు.


నిండుకుండలా మారిన నిజాంసాగర్ కొత్త చెరువు

జిల్లాలో పంటల సాగు ఇలా...

ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వరి పంట 71,635 ఎకరాల్లో, మక్క 63,226, కంది 8,980, పెసర 15,092, మినుములు 15,215, సోయాబీన్ 1,02,776, పత్తి 48,736 ఎకరాల్లో సాగవుతున్నాయి. వరి సాగు విస్తీర్ణం మరింత పెరగాల్సి ఉంది. రైతులు కొందరు బోర్ల వద్ద నాట్లు వేసినా ఇంకా చాలా చోట్ల నాట్లు వేయలేకపోయారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నాట్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో సింగీతం, కల్యాణి ప్రాజెక్టులు పొంగిపొర్లాయి. పోచారం ప్రాజెక్టులోకి కొత్తనీరు కొంతమేర వచ్చింది. అయితే ప్రధాన జలాశయమైన నిజాంసాగర్‌లోకి కొంతమేర ఇన్‌ఫ్లో ఉన్నా.. పంటలకు ఉపయోపడేంత నీరు చేరలేదు. ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండితేనే రబీకి భరోసా లభిస్తుంది.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న సమాఖ్య సిబ్బంది

కామారెడ్డి రూరల్ (కామారెడ్డి): మండల సమాఖ్య అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ల నిరవధిక సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. మండల సమాఖ్య సిబ్బంది కళ్లకు గంతులు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు టీ జేఏసీ చైర్మన్ జగన్నాథం, బహుజనుల ఐక్య వేదిక కన్వీనర్ క్యాతం సిద్దిరాములు, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అగ్గి రవీందర్ మద్దతు తెలిపారు. మండల సమాఖ్య సిబ్బంది జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

బస్సు కోసం విద్యార్థుల ఆందోళన


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

రామారెడ్డి(ఎల్లారెడ్డి): రెడ్డిపేట గ్రామంలోకి రావాల్సిన ఆర్టీసీ లోకల్ బస్సు రావడం లేదని విద్యార్థులు బుధవారం ఆందోళన నిర్వహించారు. అన్నారం గ్రామం నుంచి కామారెడ్డి వస్తున్న ఆర్టీసీ బస్సును అడ్డుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కొద్ది రోజుల పాటు రెడ్డిపేట గ్రామానికి లోకల్ బస్సు వచ్చేదని గత కొద్ది రోజులుగా బస్సు రాకపోవడంతో ప్రతిరోజు అన్నారం, భీంగల్ బస్సులో నిలబడి కళాశాలకు వెళ్తున్నామని వెంటనే రెడ్డిపేట గ్రామానికి లోకల్ బస్సును నడిపించాలని విద్యార్థులు కోరారు. అధికారులు హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. గ్రామస్తులు విద్యార్థులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

కరెంటు.. త్వరలో 'ప్రీపెయిడ్'

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యుత్ బకాయిల సమస్యను అధిగమించచాడానికి, విద్యుత్ దుబారాను అరికట్టడానికి ఆ శాఖ ప్రీపెయిడ్ మీటర్లను బిగించాలని నిర్ణయించింది. ఈ దిశగా కసరత్తు కూడా ప్రారంభించింది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని బిగించడానికి ఏర్పాట్లు చేస్తోంది. బిల్లుల బకాయిలు ఎక్కువగా ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాద్ సర్కిల్ పరిధిలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలు ఉన్నాయి. మొదట కేటగిరి, 2, 3, 7లలో ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, పాఠశాలలలో ప్రీపెయిడ్ మీటర్లను అమర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ నెలలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.

జీపీల పెండింగ్ బిల్లులు రూ. 180 కోట్లు..

నిజామాబాద్ సర్కిల్ పరిధిలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పరిధిలో గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు రూ. 180 కోట్లకుపైగా ఉన్నాయి. ఈ భారం తగ్గడం లేదు. పంచాయతీలకు ఆదాయం లేకపోవడంతో భారం పెరిగిపోతూనే ఉంది.

కేటగిరి-2, 3, 7లలో ప్రీపెయిడ్ మీటర్ల బిగింపునకు డివిజన్ల వారీగా అవసరమైన మీటర్ల వివరాలు..

డివిజన్		అవసరమైన మీటర్లు
నిజామాబాద్	–	1,179
ఆర్మూర్	–	906
కామారెడ్డి	–	961
బాన్సువాడ	–	913
మొత్తం	–	3,959

బకాయిలు రూ. 10 కోట్లపైనే..

విద్యుత్‌శాఖకు ప్రభుత్వ కార్యాలయాలల్లో బిల్లుల వసూలు తలనొప్పిగా తయారయ్యింది. సర్కిల్ పరిధిలోని ఆయాశాఖల్లో ప్రతి నెల విద్యుత్‌బకాయిలు పెరిగిపోతూనే ఉన్నాయి. కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన ఉదంతాలూ ఉన్నాయి. కేటగిరి–2, 3, 7లకు సంబంధించి సుమారు రూ. 10 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయి. విద్యుత్ అధికారులు ఎన్నిసార్లు తిరిగినా బకాయిలు వసూలు కావడం లేదు. బకాయిలు విద్యుత్ శాఖకు భారంగా మారాయి. దీనికి చెక్ పెట్టడానికి సర్కారు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. నూతన విధానంలో విద్యుత్ వాడుకోవాలంటే ముందుగా బ్యాలెన్స్ వేసుకోవాల్సిందే.. ఎంత బ్యాలెన్స్ ఉంటే అంతసేపు విద్యుత్ సరఫరా అవుతుంది. బ్యాలెన్స్ అయిపోగానే సరఫరా నిలిచిపోతుంది. బ్యాలెన్స్ కార్డులు ప్రతి ఈఆర్వో కార్యాలయంలో అందుబాటులో ఉంచనున్నారు.

దుబారాకు చెక్ పెట్టేందుకు..

ప్రీపెయిడ్ మీటర్ల రాకతో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దుబారాకు చెక్‌పడనుంది. ప్రస్తుతం పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని గదుల్లో సిబ్బంది లేకపోయినా లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్స్ ఆన్‌లోనే ఉంటున్నాయి. కొన్నిచోట్ల రాత్రంతా అలాగే పని చేస్తున్నాయి. వేలల్లో బిల్లులు వస్తున్నాయి. ప్రీపెయిడ్ మీటర్ల వినియోగం ద్వారా విద్యుత్‌ను జాగ్రత్తగా, అవసరాన్ని బట్టి వాడుకుంటారు.

సెల్‌ఫోన్ తరహాలోనే..

సెల్‌ఫోన్ రీచార్జి చేసుకున్నట్లుగానే ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్‌నూ రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. ప్రీపెయిడ్ మీటర్ రీచార్జి సిస్టంలో బ్యాలెన్స్ అయిపోయే ముందు ఇండికేషన్ వస్తుంది. బ్యాలెన్స్ అయిపోయిన తర్వాత రెండు రోజుల పాటు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. బ్యాలెన్స్ అయిపోగానే రెండు రోజుల్లో రీచార్జి చేసుకోవాల్సి ఉంటుందన్నమాట. గ్రేస్ పీరియడ్ పూర్తయ్యేలోగా రీచార్జి చేసుకోకపోతే విద్యుత్‌సరఫరా నిలిచిపోతుంది.

ప్రస్తుతం అవసరమైన మీటర్లు..

మొదట ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, పాఠశాలల్లో ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సర్కిల్ అధికారులు పంపించారు. కామారెడ్డి డివిజన్‌కు 961, బాన్సువాడ డివిజన్‌కు 913, నిజామాబాద్ డివిజన్‌కు 1,179, ఆర్మూర్ డివిజన్‌కు 906 ప్రీపెయిడ్ మీటర్లు అవసరం అవుతాయని సర్కిల్ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే 2,700 మీటర్లు స్టోర్‌కు చేరాయి. మిగతావి త్వరలోనే వస్తాయని తెలిపారు.

పరిశ్రమలకు అవసరమైనవి..

నిజామాబాద్ డివిజన్‌లో 40, ఆర్మూర్‌లో16, కామారెడ్డి, బాన్సువాడలో 05 మీటర్లు అవసరం ఉన్నాయి.

జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 3.47 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. దశలవారీగా అన్ని కనెక్షన్లకు ప్రీపెయిడ్ మీటర్లు బిగించే అవకాశాలున్నాయి.

సెప్టెంబర్‌లో మీటర్లు బిగిస్తాం

ప్రీపెయిడ్ మీటర్లను బిగించాలని సర్కారు నిర్ణయించింది. వచ్చేనెలలో ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ మీటర్లను బిగించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే సర్కిల్‌కు 2700 ప్రీపెయిడ్ మీటర్లు వచ్చాయి. మీటర్లు బిగించాక ముందుగా రీచార్జి చేయించుకుంటేనే విద్యుత్ సరఫరా అవుతంఉది. లేకపోతే లేదు. ఎన్ని డబ్బులకు ఎన్ని యూనిట్లు వాడుకోవచ్చు అన్న వివరాలను త్వరలోనే తెలియజేస్తాం.

– ప్రభాకర్, విద్యుత్ శాఖ ఎస్ఈ, నిజామాబాద్

ఇదెక్కడి న్యాయం..?

- శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు..
- డ్రైవర్లు, కండక్టర్ల ఆరోపణ
- ఏకమైన కార్మిక సంఘాలు
- ఆరో రోజుకు చేరిన ధర్నా
- పట్టించుకోని యాజమాన్యం, అధికారులు

'ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు.. ఇంతకుముందు ఉన్నదే ఇవ్వండి.. ఇప్పుడు పనిభారం పెంచి శ్రమ దోపిడీ చేస్తున్నారు.. ఇదెక్కడి న్యాయం'.. అంటూ బాన్సువాడ ఆర్టీసీ డిపో కార్మికులు మండిపడుతున్నారు. గతంలో మాదిరిగానే స్పెషల్ లీవ్ ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఎక్కువ సమయం పని చేస్తే కేవలం 90నిమిషాలు ఓటీ ఇవ్వడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు.


ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

బాన్సువాడ టౌన్(బాన్సువాడ):

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా డిపో అధికారులు కార్మికులకు నిబంధనలు విధిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. బాన్సువాడ ఆర్టీసీ డిపోలో 85 ఆర్టీసీ, 22 అద్దె బస్సులు నిత్యం వివిధ మండల కేంద్రాలకు, గ్రామాలకు, పట్టణాలకు వెళ్తూ వస్తున్నాయి. డ్రైవర్లు 193 మంది ఉంటే, కండక్టర్లు 235 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఒక్క బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో నిత్యం 14 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. ఇవే కాకుండా ఆర్డినరీ, బీదర్, జహీరాబాద్, మహారాష్ట్ర సర్వీసులు నిజామాబాద్ రూట్‌లో నడుస్తున్నాయి. గతంలో ఈ రూట్‌లో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు 420 కిలోమీటర్లు కార్మికులు డ్యూటీలు చేసేవారు. ప్రస్తుతం అదనంగా మరో 104 కిలోమీటర్లు పెంచారు. దీంతో కార్మికులకు పని భారం పెరిగింది. ప్రతి కార్మికుడు 13 గంటల విధులు నిర్వహిస్తే ఐదు గంటల ఓటీ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే డిపో అధికారులు గంట యాభై నిమిషాలు(90) మాత్రమే ఓటీ ఇస్తున్నారు. దీంతో కార్మికులందరూ యాజమాన్యం, అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అధికారులు, యాజమాన్యం తీరును వ్యతిరేకిస్తూ టీఎంయూ, ఎన్‌ఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్, ఎస్‌డబ్ల్యూఎఫ్ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి జేఏసీగా ఏర్పడి ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏ డిపోలో లేని నిబంధనలు కేవలం బాన్సువాడ డిపోలో ఉన్న కార్మికులపై ఒత్తిడి తేవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు



కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. 13గంటలు పని చేస్తే 5గంటల ఓటీ ఇచ్చేవారు. కాని ఇప్పుడు 1:50 నిమిషాలు మాత్రమే ఇస్తున్నారు. దీంతో కార్మికులపై పని భారం పెరిగింది. యాజమాన్యం ఈ నిర్ణయం ఉపసంహరించుకోవాలి. లేదంటే పోరాటం మరింత ఉధృతంగా చేస్తాం.

– డి. సంజీవ్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి

కార్మికులకు పని భారం తగ్గించాలి



కార్మికులకు పని భారం తగ్గించాలి. ఎక్కడా లేని విధంగా బాన్సువాడ డిపోలోనే ఈ నిర్ణయం తీసుకోవడం బాధాకరం. యాజమాన్యం, అధికారులు ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి. లేదంటే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– గిరిధర్, టీఎంయూ డిపో కార్యదర్శి

డిపోలో సమస్యలు తీవ్రమయ్యాయి



బాన్సువాడ డిపోలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు తీవ్రమయ్యాయి. యాజమాన్యం మొండి వైఖరి వీడాలి. ప్రత్యేక రాష్ట్రమొస్తే కార్మికుల బతుకులు మారతాయని అనుకుంటే భారమవుతున్నాయి. జకల జనుల సమ్మెలో ఆర్టీసీ పాత్ర కీలకం. ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలి.

– మల్లయ్య, ఈయూ కార్యదర్శి

బైక్‌ను ఢీకొన్న కారు: ఒకరి మృతి


పండరి మృతదేహం

బిచ్కుంద(జుక్కల్): మండలంలోని కందర్‌పల్లి గ్రామం వద్ద ఎన్‌ఎన్‌ఏ రహదారిపై బుధవారం బైక్‌ను కారు ఢీకొంది. దీంతో ఒకరి మృతి చెందారు. కాగా మరొకరికి గాయాలయ్యాయి. పిట్లం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన పండరి(28) బంధువుల అమ్మాయిని తీసుకొని మద్నూర్ వైపు నుంచి రాంపూర్ వస్తుండగా వెనక నుంచి వస్తున్న మహారాష్ట్రకు చెందిన కారు అతివేగంతో ఢీకొంది. దీంతో పండరి అక్కడికక్కడే మృతి చెందాడు. లావణ్యకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. కారు అతివేగంతో అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టిందని చేనులో పనులు చేస్తున్న రైతులు తెలిపారు. ఘటన స్థలానికి ఎస్‌ఐ నాగరాజు చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

రెంజల్(బోధన్): ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన కల్లెం గంగాధర్(28) అనే యువకుడు బుధవారం తెల్లవారుజామున పురుగుల మందు సేవించి ఆత్మహత్యాప్రయత్నం చేశాడు. గుర్తించిన కుటుంబీకులు వెంటనే 108లో నిజామాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం రాత్రి భార్యతో గొడవ పెట్టుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ప్రభాకర్ కేసు నమోదు చేశారు.

ఊపిరాడక 20 సబ్సిడీ గొర్రెల మృత్యువాత


బీర్కూర్‌లో మృతి చెందిన గొర్రెలు

బీర్కూర్: గొర్రెల తరలింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 20 గొర్రెలు ఊపిరాడక మృత్యువాత పడిన సంఘటన నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మ, యాదవులకు సబ్సిడీపై గొర్రెలు అందిస్తోంది. దీనిలో భాగంగానే గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు కర్ణాటకలోని హుమ్నాబాద్‌లో గొర్రెలు కొనిచ్చారు. అక్కడి నుంచి గొర్లను లారీలో తెచ్చారు. లారీలో పరిమితికి మించి నింపారు. బుధవారం ఉదయం గొర్రెలను దించగా 20 గొర్రెలు మృతిచెందాయి. దీంతో లబ్ధిదారులు ఆందోళనకు గురయ్యారు. గొర్రెల్లో సిద్దార్థకు చెందిన 5గొర్రెలు, సాయిలుకు చెందినవి 3, నారాయణకు చెందినవి 3, పోశెట్టికి చెందిన 2, దివిటి శంకర్‌కు చెందిన 3, రఘుపతికి చెందిన 4 గొర్లు ఉన్నాయి. గొర్రెలకు ఇన్సూరెన్స్ వర్తింపజేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

కుక్కల దాడిలో ఐదు...

కోటగిరి(బాన్సువాడ): మండలంలోని కొడిచర్లలో బుధవారం ఉదయం కుక్కలు గొర్రెలపై దాడి చేశాయి. దీంతో ఐదు గొర్రెలు మృతిచెం దినట్లు బాధితులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుర్మ, యాదవులకు సబ్సిడీపై పంపిణీ చేసిన యూనిట్‌లో భాగంగా గొర్రెలు కొనుగోలు చేసినట్లు గ్రామానికి చెందిన నాగొండ, గంగొండ తెలిపారు. నాగొండకు చెందిన రెండు గొర్రెలు, గంగొండకు చెందిన రెండు గొర్రెలు మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.25 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వీటిని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సర్పంచ్ ఇర్వంతు తెలిపారు.

చెక్ బౌన్స్ కేసులో ఒకరికి జైలు

పెర్కిట్(ఆర్మూర్): చెక్ బౌన్స్ కేసులో ఆర్మూర్ పట్టణానికి చెందిన కర్షన్ అరవింద్ అనే వ్యక్తి ఆర్మూర్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఉదయ కుమార్ ఏడాది జైలు శిక్ష, రూ.5వేల జరిమాన విధించినట్లు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన రంజిత్‌రెడ్డి అనే వ్యక్తి 2014లో అరవింద్‌పై చెక్ బౌన్స్ కేసు నమోదు చేశాడు. బుధవారం ఆర్మూర్ కోర్టులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి అరవింద్‌కు జైలు శిక్ష ఖరారు చేశారు.

బహ్రెయిన్ నుంచి పోతంగల్ చేరిన మృతదేహం

గాంధారి(ఎల్లారెడ్డి): బతుకు దెరువు కోసం బహ్రెయిన్ వెళ్లిన పోతంగల్ గ్రామానికి చెందిన మర్కంటి బాబు(32) ఈనెల 6న అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా బుధవారం మృతదేహం గ్రామానికి చేరిందని సర్పంచ్ రాజమణి తెలిపారు. బాబు అప్పులు చేసి ఐదు నెలల క్రితం బహ్రెయిన్ వెళ్లాడని, అక్కడ బల్దియాలో కార్మికుడిగా పనిచేస్తున్నాడన్నారు. రోడ్డుపై పని చేస్తుండగా వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారని పేర్కొన్నారు.

కూతురిపై అత్యాచారం : నిందితుడి రిమాండ్

జుక్కల్: కన్న కూతురిపై అత్యాచారం చేసి గర్భవతిని చేశాడో వ్యక్తి. ఈ ఘటన గుండూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గుండూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కూతురు బీర్కూర్‌లోని హాస్టల్‌లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతోంది. ఆమె పండుగల సమయంలో ఇంటికి వచ్చినప్పుడు తండ్రి అత్యాచారానికి పాల్పడేవాడు. రెండు రోజుల క్రితం హాస్టల్‌లో బాలిక కడుపునొప్పితో బాధపడగా సిబ్బంది ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. రెండు నెలల గర్భవతి అని వైద్యులు తేల్చారు. దీంతో హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. తండ్రి తరచూ అత్యాచారానికి పాల్పడేవాడని బాలిక తెలిపింది. పోలీసులు మారుతిని అదుపులోకి తీసుకుని విచారించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, నిందితుడిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల అదుపులో 'ట్రాన్స్‌ఫార్మర్' నిందితులు?

ఐదు జిల్లాల్లో చోరీ కేసులు


దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు(ఫైల్)

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): ఇరవై రోజులుగా డిచ్‌పల్లి పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాపర్ వైర్ చోరీ చేసినవారు ఎట్టకేలకు పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేవలం పది రోజుల వ్యవధిలో 9 ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని విలువైన కాపర్ వైర్‌ను దుండగులు ఎత్తుకెళ్లారు. దీనిపై సీపీ కార్తికేయ డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎస్‌ఐ కట్టా నరేందర్‌రెడ్డి బర్ధిపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులు బృందాలుగా ఏర్పడి రాత్రి పూట గస్తీ తిరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్స్ చోరీ చేసినవారిని పట్టుకుని పోలీసులకు అందించాలని కోరారు. సీపీ ఆదేశాల మేరకు డిచ్‌పల్లి సీఐ తిరుపతి ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్స్ కాపర్ వైర్ చోరీ నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం వారం రోజులుగా వివిధ ప్రాంతాల్లో ముమ్మరంగా గాలించారు. చివరకు హైదరాబాద్ శివారులో ఆరుగురు సభ్యులు గల ముఠా కాపర్ వైర్ కోసం ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రెండు రోజుల క్రితం వీరిని డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను తరలించి విచారిస్తున్నట్లు సమాచారం. ఈ ముఠా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో సుమారు వందకుపైగా ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను అమ్మి సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. నిందితుల నుంచి కొంత డబ్బు, కాపర్‌వైర్ లభించగా, మిగిలిన డబ్బును రికవరీ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో విచారణ పూర్తిచేసి నిందితులను రిమాండ్ చేయనున్నట్లు సమాచారం.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. కాలనీకి చెందిన దానయ్య ఉపాధ్యాయుడిగా పనిచేస్తారు. అతడి భార్య ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తుంది. ఇద్దరు బుధవారం ఉదయాన్నే ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. చోరీపై దానయ్య పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. 7 తులాల బంగారం, రూ.18 వేల నగదు చోరీ జరిగినట్లు బాధితులు చెప్పారు. విచారణ అనంతరం చోరీ వివరాలు, నష్టం వెల్లడిస్తామని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

నగరంలో బైక్..

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): నగరంలోని కంఠేశ్వర్ ఆలయంలో పూజలు చేసేందుకు వచ్చిన ఒకరి బైక్ చోరీకి గురైయ్యింది. మారుతినగర్‌కు చెందిన నర్సింహస్వామి బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థలో పని చేస్తారు. ఈనెల 21న శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో కంఠేశ్వర్ శివాలయంలో పూజలు చేసేందుకు హీరో స్ప్లెండర్ రెడ్ కలర్ ఏపీ 25ఏడీ 6291 నంబరు గల బైక్‌పై వచ్చాడు. దాన్ని ఆలయం ఎదుట నిలిపి ఉంచి లోనికి వెళ్లి పూజలుచేసి బయటకు వచ్చేసరికి బైక్ లేదు. దీంతో నర్సింహస్వామి బుధవారం మూడో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గురువారం । ఆగస్టు । 24 । 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / నిజామాబాద్ వాతావరణం

గరిష్టం	కనిష్టం
35.2° / 32.5°	23.8° / 23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బొట బంగారు బొట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

కల్యాణ మండపాలు..

నిజామాబాద్	
మున్నూరుకాపు (ప్రగతినగర్)	08462-234240
మున్నూరుకాపు (శివాజీనగర్)	94400 04241
మున్నూరుకాపు (దుబ్బ)	99482 56581
బస్వా గార్డెన్స్	98489 70666
బింగి గార్డెన్స్	98483 92910
గోనెరెడ్డి కల్యాణ మండపం	99590 53333
కమ్మ సంఘం	99638 73003
మహేశ్వరి భవన్	92480 45888
ఎంజీ కల్యాణ మండపం	98493 93872
మొటాటిరెడ్డి	92474 53547
పురుషోత్తం గుప్తా	98490 59327
నేషనల్ ఫంక్షన్ హాల్	98495 20369
అమృత గార్డెన్స్	99513 21919
సదానంద్ గార్డెన్స్	92476 98767
సోని ఫంక్షన్ హాల్	98853 56194
శ్రావ్య గార్డెన్స్	94408 06059
లక్ష్మి కల్యాణ మండపం	08462-238832
కిసాన్ మున్నూరుకాపు	95536 37774
వెంకటేశ్వర (గాయత్రినగర్)	98481 36519
సుగుణ గార్డెన్స్	98855 79042
ది ఇంపీరియల్ గార్డెన్స్	98491 05763
వైస్రాయ్ గార్డెన్స్	99481 19115
విజయలక్ష్మి గార్డెన్స్	86864 48282
వినాయక కల్యాణ మండపం	99481 22925
వ్యాస్‌భవన్	99482 76857
ఎస్‌వీఎల్ కల్యాణ వేదిక	94402 29849
పద్మావతి కల్యాణ వేదిక	94402 29849
ఏఎంఆర్ గార్డెన్స్	94405 33300
భారతి గార్డెన్స్	90596 16666
బృందావన్ గార్డెన్స్	90596 36666
సందీప్ గార్డెన్స్	97057 54228
బీఎల్‌ఎన్ గార్డెన్స్	92461 66116
టీటీడీ	08462-231168
ఇందూరు మున్నూరు	08462-246456
బోధన్	
టీటీడీ, సంజీవ్ రెడ్డి	94405 12256
మహాలక్ష్మి మందిర్, నరేందర్	94404 38781
గోవిందు మణెమ్మ, శ్రీకాంత్	99123 31063
రవి ఫంక్షన్ హాల్, రవి	99487 96760
ఏఆర్ గార్డెన్, ఇంతియాజ్	80965 55111
అప్నా ఫంక్షన్ హాల్, సాజిద్	85208 10505
బాబా ఫంక్షన్ హాల్, బాబా	83861 05086
ఈవెంట్ ప్లాజా, మాలిక్	78425 87705
సాగర్ ఫంక్షన్ హాల్, నిజాం	94405 53886
జీనత్ ఫంక్షన్ హాల్, గఫార్	99486 27485
ఉర్దు ఘర్ హాల్, ఖుర్షిద్	94400 07910
డిచ్‌పల్లి	
కేఎన్‌ఆర్ గార్డెన్స్	80997 89897
షాదీఖానా, ఘన్‌పూర్	98857 67245
ఎల్‌జీ గార్డెన్స్, డిచ్‌పల్లి	94403 31667
ఆర్మూర్	
బాలాజీ ఏసీ ఫంక్షన్ హాల్	94908 38383
ఎమ్మార్ గార్డెన్, పెర్కిట్	99482 37080
నిమ్మల గార్డెన్, మామిడిపల్లి	99591 87788
క్లాసిక్ ఫంక్షన్ హాల్, పెర్కిట్	98489 36365
సిటీ గార్డెన్, పెర్కిట్	94401 39786

టెంట్‌హౌస్

నందిపేట	
ఫ్రెండ్స్	99488 02082
భవాని	96406 92032
స్నేహ	99630 80026
నసీబ్	94412 03877
భారత్	99124 09369
ఫేమస్	94415 39550
డిచ్‌పల్లి	
అంబికా	95737 37245
షాదాబ్	98857 67245
న్యూడీలక్స్	90108 35387
గౌస్	99637 27152
ఎంఎన్	98852 67337
నిజామాబాద్	
ఈశ్వర్	93473 99360
వేదభారతి	99598 72152
నందసాయి	98483 16201
నితిన్	99519 82818
బాలాజీ	98491 04870
విజయ	99484 80696
నిజామాబాద్	98485 73810
ఫేమస్	98492 35928
డిలక్స్	98484 02754
ఎంజీ	98493 93872
బోధన్	
శ్రీ వాల్మికి, దీపక్	98489 87428
వాల్మికి, గోపి	98489 86808
గోపి, అబ్బయ్య	99593 40892
నూతన్, సంజీవ్‌రెడ్డి	94405 12256
భరత్, గంగాధర్	9640 171434
శ్రీసాయి, నరేందర్	94404 38781
సాగర్, నిజామొద్దీన్	94405 53886
మహేశ్వరి, సాయిలు	98481 82603
సోని, డెకోరేటర్, సలీం	90007 87973
రవి, రవి	99487 96760
సుమన్, దేవ్‌కుమార్	94403 91357
నవీపేట	
వంశీ	94417 21936
రాజా	99892 22148
నేషనల్	96525 77301

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

మట్టిని తెచ్చి.. రూపం ఇచ్చి..

ఉత్సాహంగా మట్టి గణపతుల తయారీ, అందజేత


అశోక్‌నగర్‌లో మట్టి వినాయకులను అందజేస్తున్న సభ్యులు


భిక్కనూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..


రాజంపేటలో మట్టి వినాయకులను అందజేస్తున్న సభ్యులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్యవైశ్య యువజన సం ఘం, విశ్వ ఉమెన్స్ హాస్టల్, కామారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి పట్టణంలో భారత్‌రోడ్‌లో పర్యావరణ మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే అశోక్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయ ఆలయంలో ఆర్యవైశ్య యువ జన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, ప్రతినిధులు బి.సంతోష్, ఎస్.రమణ, రాజు, టి.రమేశ్, టి.వాసు, సుదర్శన్, కే.నాగరాజు, పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు. గురువారం కామారెడ్డి ఏరియా ఆస్పత్రి ఎదుట ఉదయం 8 గంటలకు ఉచితంగా మట్టి గణపతులను ఇస్తున్నట్లు అధ్యక్షుడు అనిల్‌కుమార్ తెలిపారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను బుధవారం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సలహాదారులు శ్రీరాం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గంగెల్లి మధుసూదన్, కోశాధికారి గూ డెపు సిద్ధగిరి, ప్రతినిధులు బొందుగుల రవీందర్, కొం డూరి శ్రీనివాస్, గంగెల్లి శివకుమార్, జగదీశ్వర్, అతి మాముల శ్రీశైలం, గజవాడ రాజేందర్, ముర్కి సం తోష్, ప్రకాశ్, గంజి శ్రీను, రామక్రిష్ణ, అతిమాముల శ్రీనివాస్, పార్శిరమేశ్ పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను బుధవారం ప్రజలకు పంపిణీ చేశారు. కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ము త్యపు సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, కోశాధికారి బంధం పద్మారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మొగిల్లిపల్లి రమేశ్, ప్రతినిధులు వీ రేశం, సిద్ధిరాములు, సురేందర్, క్రిష్ణమూర్తి, నరేందర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాచాపూర్‌లో..

మండలంలోని కాచాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ఉపాధ్యాయ బృందానికి మంగళవారం అందజేశారు. మట్టి విగ్రహాలతోనే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రలీల, గంగమణి, శ్రీరంగం శ్రీనివాస్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, రామక్రిష్ణ, సంతోష్, దేవేందర్, శ్రీనివాస్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



పైప్‌లైన్ వేయాలి

దోమకొండ: మండల కేంద్రంలోని బీబీపేట రోడ్డు మూలమలుపు వద్ద రోడ్డుకింద నుంచి మురికి నీరు వెళ్లడానికి వీలుగా పైపులైన్ వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మురికినీరు వెళ్లడానికి గతంలో ఉన్న పైపులు పగిలిపోగా వాటిని తొలగించారు. కాని కొత్తవాటిని బిగించక నీరు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి నెలకొంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

న్యూస్ బాక్స్

మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ప్రచారం


బొట్టు పెట్టి అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

దోమకొండ : మండలంలోని అంబారీపేట గ్రామంలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్డి లేని ప్రతి ఇంటికి వెళ్లి ఐకేపీ సిబ్బంది ఇంటిలోని మహిళలకు నుదుట తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవీందర్, సీసీలు రాజేశ్వరి, లింగం, గ్రామ మహిళ సంఘం ప్రతినిధులు సులోచన, సుజాత, సర్పంచ్ కుంట గంగవ్వ ఉన్నారు.

మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం


ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

మాచారెడ్డి : మాచారెడ్డి మహిళ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా సిహెచ్.మంజుల, ఉపాధ్యక్షురాలుగా భూలక్ష్మి, కార్యదర్శిగా టి.మంజుల, సంయుక్త కార్యదర్శిగా దేవరాజవ్వ, కోశాధికారిగా అనూజలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ రవీందర్‌రావు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మనోహర్, ఆయా గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి

దోమకొండ: పీఎం మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు దుంప నర్సింలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో శక్తి కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మురళీధర్‌గౌడ్, అంజాగౌడ్, రమణ, రంజీత్‌గౌడ్, దేవరాజ్‌గౌడ్, రాములుగౌడ్, వంశీలాల్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సూపర్‌ఫాస్ట్ రైలును కామారెడ్డిలో ఆపాలని వినతి


ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి అర్బన్: ఓఖా–రామేశ్వరం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు కామారెడ్డిలో కూడా ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ నాయకులు జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. గుజరాత్‌లోని ఓకా నుంచి తమిళనాడు రామేశ్వరం వరకు నేరుగా వెళ్లే సూపర్‌ఫాస్ట్ రైలును కామారెడ్డిలో ఆపడం వల్ల ఇక్కడి ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గత కొన్నేళ్లుగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదని చర్యలు తీసుకుని రైలు కామారెడ్డిలో నిలిపేట్లు చూడాలన్నారు. నాయకులు రమేశ్‌గుప్తా, రామక్రిష్ణ, సాయిదీప్, పద్మాశేఖర్, రాములు, కృపాకర్‌లు ఉన్నారు.

పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు


సభ్యత్వాన్ని అందజేస్తున్న జాగృతి నాయకులు

కామారెడ్డి అర్బన్: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం బుధవారం కామారెడ్డి మంజీర డిగ్రీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టీజేఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్ కొత్తగా చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కామారెడ్డిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఎంపి కవిత హామీ ఇచ్చినట్లు చరణ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ అనంతరాములు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రోశయ్య, కోకన్వీనర్ కపిల్‌రెడ్డి, కోశాధికారి చక్రధర్, డివిజన్ ప్రతినిధులు సంతోష్‌రెడ్డి, హరీష్, బట్టు పద్మ, బాలాజి, రవి, సనత్‌రెడ్డి, బోజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

84వ రోజుకు చేరిన దీక్షలు

దోమకొండ : మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు చేపట్టిన రిలేదీక్షలు బుధవారం నాటికి 84వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో గ్రామ మహిళ సంఘానికి ప్రతినిధులు కమ్మరి లావణ్య, జొన్నల నీలవేణి, కవిత, జ్యోతి, కుమ్మరి రాజమణి, నాగుల లక్ష్మి, నాగరావు లక్ష్మి, మంజుల తదితరులు కూర్చున్నారు.

లోకల్ వాయిస్

డీఎస్సీ వేయాలి



దోమకొండ: ప్రభుత్వం డీఎస్సీని వెంటనే ప్రకటించాలి. మూడేళ్లుగా డీఎస్సీ వేస్తారని ఆశగా చూస్తున్నాం. ఇప్పటివరకు మూడుసార్లు కోచింగ్ తీసుకున్నాం. టెట్‌కూడా రాసి క్వాలిఫై అయ్యాము. ఉద్యోగం వస్తుందని ఎదురుచూస్తే ప్రభుత్వం ప్రకటనలే చేస్తుంది. నిరుద్యోగులకు నిరాశ మిగులుతోంది. ఇకనైనా ప్రభుత్వం డీఎస్సీ వేసి ఉద్యోగ భర్తీని చేయాలి.

– గణేశ్, దోమకొండ

‘అంగన్‌వాడీ’లను పకడ్బందీగా నిర్వహించాలి

- ఐసీడీఎస్ ఉమ్మడిజిల్లా ఆర్గనైజర్ బంగారు నవనీత
- అంగన్‌వాడీల పనితీరుపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న బంగారు నవనీత

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): జిల్లాలోని అంగన్‌వాడీల నిర్వహణ పకడ్బందీగా కొనసాగాలని, గర్భిణులు, బాలింతలకు ఒకపూట సంపూర్ణ భోజనం అందించాలని ఉమ్మడి జిల్లా ఐసీడీఎస్ ఆర్గనైజర్ బంగారు నవనీత, కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ అధికారిణి రాధమ్మలు అన్నారు. బుధవారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని జనహిత భవనంలో ఐసీడీఎస్ సీడీపీవోలు, పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవనీత, రాధమ్మలు మాట్లాడుతూ మహిళలకు ఏ సమస్య వచ్చినా 181 హెల్ప్‌లైన్ నంబర్‌కు మాట్లాడే విధంగా సమావేశాల్లో చైతన్యం చేయాలన్నారు. ప్రీ స్కూల్ అసెస్‌మెంట్, వివాహాల రిజిస్ట్రేషన్ పర్యవేక్షించి అమలు చేయాలని కోరారు. ఆరోగ్యలక్ష్మి పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

రాజనీతి శాస్త్రం కోర్సును ప్రవేశ పెట్టాలి


రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):

తెలంగాణ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం (పొలిటికల్ సైన్స్) కోర్సును ప్రవేశపెట్టాలని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధినిని కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ యూనివర్సిటీలో 26 కోర్సులు ఉన్నా, ప్రధానమైన రాజనీతి శాస్త్రం లేదన్నారు. దీంతో ఈ ప్రాంత విద్యార్థులు రాజనీతి శాస్త్రం చదవడానికి దూరప్రాంత యూనివర్సిటీలకు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తెయూలో రాజనీతి శాస్త్రం కోర్సును ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం రిజిస్ట్రార్ విద్యావర్ధినిని సత్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వసుంధర, చంద్రశేఖర్, తిరుపతి, రవి, బాలరాజ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రైల్వేస్టేషన్ మేనేజర్‌గా బబ్లూ మీనా



నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): నిజామాబాద్ రైల్వే స్టేషన్ కొత్త మేనేజర్‌గా బబ్లూ మీనా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు స్టేషన్ మేనేజర్‌గా కొనసాగిన సయ్యద్ జావిద్ హుస్సేన్ నవీపేట స్టేషన్ సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లగా డిచ్‌పల్లి స్టేషన్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించిన బబ్బు మీనా నిజామాబాద్ స్టేషన్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు.

అక్టోబర్ 5 నుంచి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబర్ 5వ తేదీ నుంచి ప్రారంభమవుతామని డీఈవో నాంపల్లి రాజేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించి తత్కాల్ ఫీజు చెల్లించే తేదీని ఆగస్టు 26 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా 2017–18వ సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ కోర్సుల్లో అడ్మిషన్ పొందాలనుకునే అభ్యర్థులు సంబంధిత స్టడీ సెంటర్ల కో–ఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు. మీ సేవా/ ఆన్‌లైన్‌లో అభ్యర్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ వరకు అడ్మిషన్ ఫీజును చెల్లించవచ్చని, అలాగే అపరాధ రుసుముతో సెప్టెంబర్ 5 నుంచి అదే నెల 14వ తేదీ వరకు చెల్లించుకోవచ్చని డీఈవో పేర్కొన్నారు.

విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్ బుధవారం తెలిపారు. అలాగే పరీక్ష రుసుం చెల్లించిన డీడీల వివరాలను పొందుపర్చాలని ఆయన పేర్కొన్నారు.



తెయూలో హరితహారం మొక్కల పరిశీలన


మొక్కలను పరిశీలిస్తున్న వీసీ సాంబయ్య

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో మూడోవిడత హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను బుధవారం సాయంత్రం వీసీ ప్రొఫెసర్ పి.సాంబయ్య, డిచ్‌పల్లి ఎంపీడీవో మర్రి సురేందర్‌లు పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కకు రక్షణగా కంచె ఏర్పాటు చేస్తున్నామని, మొక్కలను బతికించుకోవడానికి ఉపాధి హామీ సిబ్బందితో ప్రతిరోజు నీళ్లు పోయిస్తున్నట్లు వీసీ, ఎంపీడీవోలు తెలిపారు. తెయూలో 80 వేల మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. మొక్కలకు నీటి సరఫరా కోసం కొత్తగా మూడు బోర్లు వేయించనున్నట్లు వీసీ తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జి జీఎంగా పద్మారావు

నిజామాబాద్ సిటీ(నిజామాబాద్ అర్బన్): బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్‌గా పద్మారావు నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ సర్కిల్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి జీఎంగా పనిచేసిన ఎంఏ సిద్ధిఖీ ఈ నెల 11న మేఘాలయ రాష్ట్రం షిల్లాంగ్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించక పోవడం, బదిలీ అయిన జీఎం సిద్ధిఖీ ఎవరికి బాధ్యతలు అప్పగించాలో ఉత్తర్వుల్లో లేకపోవడంతో ఇప్పటి వరకు ఆయనే జీఎంగా కొనసాగుతూ వచ్చారు. బుధవారం డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న పద్మారావుకు బాధ్యతలు అప్పగించి రిలీవ్ కావాలని హైదరాబాద్ నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో సిద్ధిఖీ రిలీవ్ కానున్నారు. పద్మారావుకు గురువారం బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. దాదాపు నాలుగు సంవత్సరాలకుపైగా సిద్ధిఖీ నిజామాబాద్ జీఎంగా పనిచేశారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక


గాండ్ల నవీన్


కుమ్మరి భాస్కర్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): జాతీయస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని ధర్మారావ్‌పేట్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు గాండ్ల నవీన్, కుమ్మరి భాస్కర్‌లు ఎంపికైనట్లు పీఈటీ అశోక్ తెలిపారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో చెన్నైలో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నై వెళ్లడానికి ఖర్చుల నిమిత్తం వీడీసీ నుంచి రూ. 6 వేలు, పాల ఉత్పత్తిదారుల సంఘం నుంచి రూ. 6 వేలు, సర్పంచ్ వాణీబాయి విద్యాధర్‌రావు రూ. వెయ్యి, ఎంపీటీసీ సభ్యుడు మల్లేశ్ యాదవ్ రూ. వెయ్యిలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, హెచ్‌ఎం శ్రీఖర్‌రావు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు మోర్తాడ్ విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మోర్తాడ్: జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాపోటీలకు మోర్తాడ్ డిగ్రీ కళాశాల విద్యార్థి టి.ప్రమోద్ ఎంపికయ్యాడు. మోర్తాడ్ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఈ నెల 13, 14 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. తద్వారా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ప్రమోద్ బెంగళూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ విద్యార్థికి మెడల్, షీల్డ్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డీకే రాజు, శ్రీకాంత్, దశరథ్ బహూకరించారు.

ఆటో బోల్తా : నలుగురికి గాయాలు


క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది

రెంజల్(బోధన్): రెంజల్ గ్రామ శివారులో బుధవారం ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలయ్యాయి. ఆటో నిజామాబాద్ నుంచి రెంజల్ మండలం సాటాపూర్ వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదం చోటు చేసుకుంది. అందులో ప్రయాణిస్తున్న అర్సపల్లికి చెందిన మొగులవ్వ తీవ్రగాయాల పాలైంది. హుమ్నాపూర్‌కు చెందిన శామయ్యతో పాటు సాయమ్మ, సాయన్నలకు సైతం గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు బయటకు తీసి 108 అంబులెన్సులో నిజామాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

నత్తనడకన బీటీ రోడ్డు పనులు

- రెండేళ్లుగా పూర్తికాని వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



గుర్జాల్- వండ్రికల్ రోడ్డుపై కంకర వేసి వదిలేసిన దృశ్యం

గాంధారి(ఎల్లారెడ్డి): గుర్జాల్-వండ్రికల్ బీటీ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పనులు ప్రారంభించి రెండేళ్ల గడుస్తున్నా పూర్తి చేయడం లేదు. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాంధారి పంచాయతీ రాజ్ రోడ్డు నుంచి గుర్జాల్ మీదుగా వండ్రికల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం సీఆర్ఆర్ 2014–15 నిధుల నుంచి రూ.4.30 కోట్లు మంజూరు చేశారు. పనులను ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి 2015 జూలై 7న ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి కాలేదు.

నిర్మించిన చోట నాణ్యత కరువు

ప్రజల దూషణలు, అధికారుల ఒత్తిడి కారణంగా కాంట్రాక్టర్ రెండేళ్లకు గాంధారి పంచాయతీ రాజ్ రోడ్డు నుంచి గుర్జాల్ వరకు పనులు పూర్త చేశాడు. అయినా నాణ్యత లోపం కారణంగా ఓ వైపు రోడ్డు పనులు కొనసాగుతుండగానే బీటీ పాడైపోతోంది. గుర్జాల్ నుంచి వండ్రికల్ వరకు రోడ్డు పనులు చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ ఉన్న రోడ్డును తవ్వేసి కంకర వేసి వదిలేశారు. గుర్జాల్, వండ్రికల్, మోతె గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనుల్లో జాప్యం కారణంగా వండ్రికల్–గుర్జాల్ మీదుగా గాంధారి వరకు నడిపే బస్సును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఆటోవాలాలు కూడా కంకరపై ఆటోలు నడపడంలేదు. అత్యవసర పనులపై ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక నైనా సంబంధిత అధికారులు సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే..

కాంట్రాక్టరు నిర్లక్ష్యం కారణంగానే పనులు నత్తనడక సాగుతున్నాయి. ఆయనకు యాదికి వచ్చినప్పుడు ఒకటి రెండు రోజులు పనులు చేస్తారు. తరువాత మళ్లి పోతారు. బాగున్న రోడ్డు తవ్వేసి కంకర వేసి వదిలేశారు. కంకరపై కనీస రోలర్ కూడా తిప్పలేదు. – పోశెట్టి, గుర్జాల్

చేతకానివారు పనులు తీసుకోవద్దు

చేతకానివారు పెద్దకాంట్రాక్టు తీసుకోవద్దు. గుర్జాల్–వండ్రికల్ రోడ్డు కాంట్రాక్టరుకు చేతకాదు. పనులు ప్రారంభించి రెండేళ్లు దాటినా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. కాంట్రాక్టరు అసమర్థత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – తానేసింగ్, గుర్జాల్ తండా

కాంట్రాక్ట్ రద్దు చేస్తాం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఉన్నారు. ఆయన చేసుకున్న అగ్రిమెంట్ టైమ్ కూడా ముగిసింది. ఇప్పటికే మూడు నోటీసులు ఇచ్చాం. అయినా స్పందించడంలేదు. కాంట్రాక్ట్ రద్దు చేసి మరో కాంట్రాక్టర్‌తో పనులు పూర్తి చేయిస్తాం. – గౌసొద్దీన్, పీఆర్ఏఈ

బజాజ్ సరికొత్త సిటీ100 ఆవిష్కరణ



బైక్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ

కామారెడ్డి అర్బన్: ఎలక్ట్రిక్ స్టార్ట్‌తో బజాజ్ సిటీ100 సరికొత్త వాహనాన్ని బుధవారం కామారెడ్డిలో బజాజ్ మోటర్‌సైకిల్ షోరూంలో పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్ ఆవిష్కరించారు. సరికొత్త ఫీచర్లు ఫ్యూయల్ గేజ్, ఫ్లెక్సిబుల్ సైడ్ ఇండికేటర్ ఇందులో ఉన్నాయన్నారు. షోరూం యజమాని బాలకిషన్, రోటరీమాజీ అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి, ఎండీ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పోచారం ప్రాజెక్టు నుంచి గురువారం నీటిని విడుదల చేయకపోతే శుక్రవారం నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మండల రైతునాయకుడు బొల్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయకట్టు రైతులతో కలిసి ర్యాలీగా ఆయన తహసీల్ కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. రెండురోజుల క్రితం ఇచ్చిన వినతిపత్రాన్ని జిల్లా అధికారులకు పంపించామని, అక్కడి నుండి వచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని కార్యాలయ సిబ్బంది నచ్చచెప్పారు. మాజీ జెడ్పీటీసీ జయరాజ్, ప్రజాఐక్య వేదిక నాయకులు బాబురావు తదితరులు ఉన్నారు.

సమాజానికి సేవ చేస్తేనే ఆత్మతృప్తి



రామారెడ్డి (ఎల్లారెడ్డి): జీవితంలో ఎంత సంపాదించినా దొరకని ఆత్మతృప్తి పరులకు సేవ చేయడంలో దొరుకుతుందని వాసవీ క్లబ్ జాతీయ అధ్యక్షుడు సౌభాగ్య అతికేశవన్ అన్నారు. ఉప్పల్‌వాయి పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఉప్పల్‌వాయి పాఠశాలలో ఉన్న వసతులు, ఉపాధ్యాయుల్లో ఉన్న అంకితభావం చూసి తను ఆశ్చర్యపోయానన్నారు. ఉప్పల్‌వాయి పాఠశాలకు అవసరమైన ఫ్యాన్‌లు, మ్యాప్ ల్యాబ్ అవసరమైన నగదు, చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం గోవర్ధన్‌రెడ్డి, వాసవీక్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మనోహర్, సర్పంచ్ అరవింద్‌గౌడ్, ఎంపీటీసీ రాజేందర్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పీడీఎస్‌యూ నాయకులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను నడపాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు కామారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డిపోను ముట్టడించారు. పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్ఎన్ ఆజాద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి ప్రతిరోజు 20వేల మంది విద్యార్థులు వచ్చి విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కిలోమీటర్ల పొడవునా నడుచుకుంటు వస్తున్నారన్నారు. కొన్ని స్టేజీల వద్ద విద్యార్థులు బస్సు ఆపితే డ్రైవర్, కండక్టర్‌లు బస్సును నిలపడం లేదని ఆరోపించారు. ప్రతినెల 5వ తేది నుంచి 30వ తేది వరకు బస్‌పాస్‌ల ప్రక్రియ కొనసాగిస్తున్నారని, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బస్‌పాస్‌ల కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలన్నారు. అనంతరం డిపోలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు జి.సురేష్, కార్యదర్శి విశాల్, ఉపాధ్యక్షుడు నరేందర్, నాయకులు నిమ్మ సురేష్, కుమార్, బాలాజీ, చెన్నప్ప, అఖిల్, శ్రవణ్, అజయ్, అఖిల, సౌమ్య, నవీన, సౌజన్య రజిత, మౌనిక తదితరులు ఉన్నారు.

కనీస వేతనం ఇప్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న బ్యాంక్ మిత్రలు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): పదేళ్లుగా పనిచేస్తున్న తమకు సెర్ప్ ద్వారా కనీస వేతనాన్ని ఇప్పించాలని ఐకేపీ బ్యాంక్ మిత్రల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ జిల్లాలోని ఆయా మండల సమాఖ్యల నుంచి బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చదువురాని మహిళలకు నిరంతరం డబ్బులు బ్యాంక్‌లో వేయడం, తీయడం పొదుపులు చేసుకోవడం, ఓచర్లు రాసి ఇవ్వడం, ఖాతాదారులకు సహాయ, సహకారం అందించడం లాంటి పనులు చేస్తున్నామని వివరించారు. రూ.500 వేతనం నుంచి పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం రూ.2వేలు వేతనం తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నుంచి గుర్తింపును, కనీస వేతనాన్ని ఇప్పించాలని ప్రభుత్వవిప్‌తో మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు ముత్యాల పుష్పలత, కార్యదర్శి రజిత, కోశాధికారి స్వరూప, ఉపాధ్యక్షురాలు జ్యోతి, లావణ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వండి

జుక్కల్: సెప్టెంబర్ 1న ఉపాధ్యాయుల సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జుక్కల్‌లో జిల్లా విద్యాధికారికి పీఆర్‌టీయూ తరపున వినతిపత్రం అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబరు 1వ తేదీ 2004లో నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులు సామాజిక భద్రతను కోల్పోతున్నారని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబరు 1న ఖిలాఫత్ దివస్‌గా నిర్వహించే సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు బస్వంత్‌రావు, శ్రీనివాస్, బాబు, మధుకర్ తదితరులు ఉన్నారు.

బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్



మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కామారెడ్డికి చెందిన వైద్యుడు పుట్ట మల్లికార్జున్‌ను నియమించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పుట్ట మల్లికార్జున్ నియామకాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను కలిసి ఆయనను సన్మానించారు. బీసీ సంఘం ప్రతినిధులు సాంబశివరాములు, ఎం.వి జయకుమార్, వనం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పైరును పరిశీలించిన అధికారులు



గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని తిప్పారం శివారులో బుధవారం నిజామాబాద్ ఏరువాక శాస్త్రవేత్తలు నవీన్‌కుమార్, ఏవో యాదగిరి పత్తి పైరును పరిశీలించారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు భూముల్లో పత్తి మొక్కలు వాడిపోతున్నాయని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వర్షాలు తగ్గి నీరు ఇంకి పోగానే పత్తి కుదురుకుంటుందన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు. వారితో పాటు రైతులు ఉన్నారు.

'పత్తి రైతులు ఆందోళన చెందొద్దు'

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు మర్కల్, తిమ్మోజివాడి, తుక్కోజివాడి గ్రామాల శివార్లల్లో గల పత్తి పంటలను బుధవారం మండల వ్యవసాధికారి నదీమొద్దిన్, ఏఈవోలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, హారిక, శిరీష పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నేలలో తేమ శాతంఎక్కువగా ఉండి, గాలి ప్రసరణ లేక తాత్కాలికంగా పత్తి వడలిపోయినట్లు అవుతుందన్నారు.మొక్క బల హీనపడకుండా ఉండేందుకు లీటరు నీటిలో 10గ్రాముల 19:19:19, 3 గ్రాముల అగ్రోమిన్ మాక్స్, 1 గ్రాము కార్బెండిజమ్ కలిపి మొక్కలపై పిచికారి చేయాలని సూచించారు. ఏరిస్ కంపెనీ ప్రతినిధి రామక్రిష్ణ, రైతులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



బొట్టు పెట్టి అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పక నిర్మించుకోవాలని బుధవారం ఐకేపీ సిబ్బంది బొట్టు, పువ్వుతో వినూత్నంగా అవగాహన కల్పించారు. పర్మళ్ల గ్రామంలో ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది ఇంటింటికి తిరిగి మరుగుదొడ్డు నిర్మించుకోవాలని కోరారు. మరుగుదొడ్డు నిర్మించుకోని వారికి సంక్షేమ పతకాలు వర్తించవని సూచించారు. సర్పంచి గంగయ్య, వీవో అధ్యక్షురాలు ఇందిర, ఏపీఎం శ్రీనివాస్, సీసీ గంగరాజు, ఎఫ్ఏ లక్ష్మణ్, పోచయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కు సన్మానం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌ను జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు బుధవారం సన్మానించారు. జాతీయ స్థాయిలో అవార్డు పొందిన కమీషనర్‌ను జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగం సురేందర్ ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

సామాజిక వైద్యుడు అశోక్

- పరిశోధనల్లో నిత్య విద్యార్థి
- సామాన్యుడి కోసం షుగర్‌వ్యాధిపై పుస్తకం
- ఆదర్శంగా నిలుస్తున్న మట్టిబిడ్డ



డయాబెటిస్ వ్యాధిపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కామారెడ్డి ఐఎంఏ వైద్యులు (ఫైల్)

సాక్షి, కామారెడ్డి :

ఆయన పుట్టి పెరిగింది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో... కష్టాలెన్నింటినో అధిగమించి కన్నవారి కలలను నిజం చేస్తూ వైద్యవృత్తిని చేపట్టాడు. వైద్య రంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ఎన్నో పరిశోధనలు చేశాడు. ప్రధానంగా డయాబెటిస్, థైరాయిడ్, ఇతర హార్మోన్లకు సంబంధించిన సమస్యలపై ఆయన చేసిన పరిశోధనలు వైద్యరంగంలో మంచి గుర్తింపును తెచ్చాయి. తాను నేర్చుకున్న వైద్య విద్య సామాన్యునికి ఉపయోగపడాలనే తపనతో 'మీ షుగర్ వ్యాధి గురించి తెలుసుకోండి.. ఆనందంగా జీవించండి' అన్నపేరుతో తెలుగులోనూ, 'నో యువర్ డయాబెటీస్ ఫర్ ఎ హ్యాపీ లైఫ్' అనే పేరుతో ఇంగ్లీషులోనూ అందరికీ అర్థమయ్యేలా పుస్తకాలను వెలువరించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ అశోక్ వెంకటనర్సు పదో తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. కామారెడ్డిలో ఇంటర్, వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో మెడిసిన్, కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావ్ వైద్య కళాశాలలో ఎండీ (జనరల్ ఫిజీషియన్) కోర్సు పూర్తిచేశారు. అంతే గాక తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 'సూపర్ స్పెషాలిటీ ఇన్ ఎండోక్రైనాలజీ' కోర్సు చదివి, అక్కడే ఎండోక్రైనాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొంతకాలం పనిచేశారు.

షుగర్ వ్యాధిపై పుస్తకం..

డయాబెటీస్, థైరాయిడ్, ఇతర హార్మోన్లకు సంబంధించిన సమస్యలపై పలు పరిశోధనలు చేసిన డాక్టర్ అశోక్ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో పరిశోధనా పత్రాలను సమర్పించి ప్రశంసలు అందుకున్నారు. 'సంజీవని ఆరోగ్య జాగృతి' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల షుగర్ వ్యాధిపై తెలుగు, ఇంగ్లీషులో రెండు పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ పుస్తకాల్లో షుగర్ బాధితులు ఆనందంగా జీవించేందుకు తేలిక మార్గాలను వివరించారు. వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వచ్చిన వారు ఎలా అధిగమించాలి.. లాంటి విషయాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో పుస్తకంలో వివరించారు.



తెలుగు, ఇంగ్లీషులో వెలువరించిన పుస్తకాలు



సామాన్యుల కోసమే పుస్తకం..

– డాక్టర్ అశోక్ వెంకటనర్సు, పుస్తక రచయిత

ప్రస్తుత సమాజంపై డయాబెటీస్ (షుగర్) వ్యాధి అత్యంత ఆర్థిక భారాన్ని మోపుతోంది. డయాబెటిస్ బాధితులు వారి కుటుంబసభ్యులు వ్యాధి గురించి అవగాహన పెంచుకుంటే సుఖమయ జీవితాన్ని అనుభవించవచ్చు. అందుకోసమే ఈ పుస్తకాన్ని వెలువరించాను. డయాబెటీస్ వ్యాధికి కారణాలు, లక్షణాలు, నిర్ధారణ, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు, ముఖ్యంగా ఆహారం, వ్యాయామం, వ్యాధివల్ల వచ్చే సమస్యలను, నివారణ చర్యలు ఈ పుస్తకంలో ఉన్నాయి.

వృత్తి ఫొటోగ్రఫీ, ప్రవృత్తి సేకరణ

పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపుల సేకరణలో హరిచరణ్



హరిచరణ్ సేకరించిన నాణేలు, పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శన (ఫైల్)

నిజామాబాద్ కల్చరల్ (నిజామాబాద్‌అర్బన్) :

దాదాపు మూడు దశాబ్దాలుగా దేశ, విదేశాలకు చెందిన పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపులను సేకరిస్తూ తన అభిరుచిని చాటుకుంటున్నాడు జిల్లాకేంద్రంలోని కోటగల్లి మైసమ్మవీధికి చెందిన హరిచరణ్.. వృత్తి ఫొటోగ్రఫీ అయినా చరిత్రకు సంబంధించిన పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపులను సేకరిస్తున్నాడు. హరిచరణ్ చిన్ననాటి నుంచే స్టాంపుల సేకరణలో ఆసక్తి పెంచుకున్నాడు. బాలభారతి పత్రికలో వచ్చిన 'స్టాంపుల సేకరణలో చిన్నపిల్లలు' వ్యాసం చదివి స్ఫూర్తి పొందానంటున్నాడు. 1992 నుంచి నాణేలు, కరెన్సీ, స్టాంపులు సేకరించడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఫొటోగ్రఫీపై మక్కువతో ఆ వృత్తిని ఎంచుకున్నాడు. ఇప్పటివరకు రూ. 3లక్షల వరకు వెచ్చించి దేశ, విదేశాల కరెన్సీ, స్టాంపులు సేకరించాడు.

విదేశాల్లోని బంధువుల ద్వారా సేకరణ..


నాలుగు వందల ఏళ్లనాటి రాగి నాణేలు, ఈస్ట్‌ఇండియా కంపెనీ, బ్రిటీష్, నిజాం, గోల్కొండ నవాబులు, ఔరంగజేబు పాలనలో కొనసాగిన నాణేలను సేకరించాడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చెలామణిలో ఉన్న కరెన్సీ సైతం సేకరించాడు. 1947లో మహాత్మా గాంధీ బొమ్మతో విడుదల చేసిన తపాల స్టాంపులు, నైజాం, బ్రిటీష్ కాలం నాటివి, వివిధ విదేశాల్లోని స్టాంపులు కూడా సేకరించాడు. సౌదీ, సింగపూర్, ఫిలిప్పీన్స్, యూఎస్, ఈజిప్టు, జోర్డాన్, కంబోడియా, బంగ్లాదేశ్, బూటాన్, శ్రీలంక, ఇండోనేషియా, ఒమన్, ఇరాన్, అఫ్ఘనిస్తాన్, కతర్, బెహరాన్, ఇరాక్, నేపాల్, జుగస్లేవియా, పాకిస్తాన్ ఇలా పలు దేశాలకు సంబంధించిన పాతనోట్లు, కొత్త నోట్లు సేకరిస్తూనే ఉన్నాడు.



వీటన్నింటిని దేశ, విదేశాల్లో ఉన్న తన మిత్రులు, బంధువుల ద్వారా సేకరించానంటున్నాడు హరిచరణ్. ప్రస్తుతం తన వయస్సు 40 సంవత్సరాలు అని తన సేకరణ ప్రయాణాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉంటానంటున్నాడు. వీటిని పలు పాఠశాలతోపాటు వివిధ చోట్ల ప్రదర్శించి విద్యార్థులను, ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ఎప్పటికైన గుర్తింపు లభిస్తుందని, గిన్నిస్ బుక్‌లో చోటు పొందాలనే విశ్వాసంతో ఈ సేకరణ చేపడుతున్నానంటున్నాడు.

కాళేశ్వరంతో సస్యశ్యామలం..

– ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



జిల్లాలో సాగునీటికి ఏండ్ల సంది రైతులు అనేక కష్టాలు పడ్డారు. బోర్లు తవ్వించి నష్టపోయారు. గోదావరి నీళ్లు వస్తయన్న మాటే గానీ.. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతం గురించి అవగాహన ఉన్న సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. జిల్లాలో లక్షా 84 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. 22వ ప్యాకేజీలో మిస్ అయిన కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్, సీతాయిపల్లి, మేడిపల్లి, చిన్నాపూర్, గండివేట్ , వెంకటాపూర్, ముదెల్లి, వెల్లుట్ల, అన్నాసాగర్ తదితర గ్రామాలను కూడా చేర్చాలి. కాటేవాడి తండా ముంపునకు గురవుతున్నందున నష్టపోయే రైతులందరికీ తగిన న్యాయం చేయాలి. రైతులకు మంచి పరిహారం ఇవ్వాలి. అసైన్డ్ భూములు ఉంటే వాటికీ కూడా పరిహారం ఇవ్వాలి. గిద్దె గ్రామం కింది వైపు నుంచి వెళుతుందని, దీనివల్ల రైతులకు ప్రయోజనం లేదని దాన్ని గ్రామం పై భాగం నుంచి మళ్లించాలి.

జిల్లాకు ఎంతో ప్రయోజ

– హన్మంత్‌షిందే, జుక్కల్ ఎమ్మె



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి జిల్లాకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు, శ్రీరాంసాగర్ నుంచి జిల్లాలోని మిగతా ప్రాంతాలకు ... తుంది. సీఎం కేసీఆర్ జిల్లా గురి... అవగాహనతోనే ప్రణాళిక రూపొ... 22వ ప్యాకేజీ ద్వారా నిజాంసాగ... ప్గల్, బిచ్కుంద మండలాల్లోని ... రాల ఆయకట్టుకు మేలు జరుగు... వాగుకు 5 టీఎంసీలు కేటాయిస్తే... నియోజకవర్గానికి మరింత ప్రయ... సాగునీరు అందితే రైతులే కాదు ... ఉపాధి దొరుకుతుంది. అన్ని వ... మేలు జరుగుతుంది.

కాళేశ్వరం ... ప్రయోజన...

- ప్రజాభిప్రాయ సేకరణలో ఏకాభిప్రాయ...
- భూములు కోల్పోయే రైతులకు న్యాయం ...
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు ...
- ప్రాజెక్టు త్వరగా నిర్మించాలని వినతు...

రిజర్వాయర్ల ముంపుపై స్పష్టత ఇవ్వాలి..

– చంద్రశేఖర్, సీపీఎం జిల్లా కార్యదర్శి, కామారెడ్డి



కామారెడ్డి రూరల్ /కామారెడ్డి క్రైం : ప్రాజెక్ట్ నిర్మాణానికి సీపీఎం అనుకూలమే. రైతులకు మేలు జరిగే పనులను సమర్థిస్తాం. అయితే ప్రాజెక్ట్‌కు సంబంధించి రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూములపై స్పష్టత ఇవ్వాలి. 2013 చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి. జిల్లాలో 3,100 ఎకరాల భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూములివ్వాలి. వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు నష్టపరిహారం ఇవ్వాలి. జిల్లాలో డీపీఆర్ ఇవ్వకుండా రైతులకు, ప్రజాసంఘాలకు అఖిలపక్ష పార్టీల నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ముందే ఇచ్చి అవగాహన సదస్సుకు పిలిస్తే బాగుండేది. డీపీఆర్‌ను తెలుగులో ఉంచి అందజేయాలి.

కష్టాలు తీరుతాయి..

– పడిగెల రాజేశ్వర్, జెడ్పీటీసీ సభ్యుడు, సదాశివనగర్



కామారెడ్డి రూరల్ /కామారెడ్డి క్రైం : కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు పూర్తయితే మా ప్రాంతంలోని రైతుల కష్టాలు తీరుతాయి. గతంలో వర్షాలు పడితేనే పంట... పండినట్టు, లేకుంటే ఎండినట్టు. వణ్యప్రా...ణులకు కూడా నీరు దొరికే పరిస్థితి లేదు... వర్షం మీదనే ఆధారపడి వ్యవసాయం చే...న్నం. బోర్లు ఎండిపోయి కరెంట్ లేక ఎ... సందర్భాల్లో పంటలు నష్టపోయినం. పంటలు పండక ఊర్లల్లో నుంచి యువకు...లు, రైతులు గల్ఫ్‌బాట పట్టారు. మా ప్రాంతానికి ప్యాకేజీ 22 రావడమే అదృ... రైతుల కష్టాలు తీర్చుతున్న ముఖ్యమంత్రి... కృతజ్ఞతలు.

...జనం..

...ల్యే



...మేలు జరుగు
...ంచి ఉన్న
...ందించారు.
...ర్, పెద్దకొడ
40 వేల ఎక
...తుంది. నల
... జుక్కల్
...యోజనం.
... కూలీలకూ
...గ్గాల ప్రజలకు

రీ డిజైన్‌తో జిల్లాకు మేలు జరిగింది..

- దఫేదార్ రాజు, జడ్పీ చైర్మన్



ప్రాజెక్టుల రీడిజైన్‌తో జిల్లాకు ఎంతో మేలు జరిగింది. ముఖ్యంగా ఎడారిగా మారిన నిజాంసాగర్ ఆయకట్టుకు మల్లన్నసాగర్ ద్వారా నీరందించే అవకాశం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ ద్వారా ఇతర ప్రాంతాలకు నీరు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా జిల్లా అంతటికి మేలు జరుగుతోంది. ముంపు రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుంది. ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రాజెక్టులు పూర్తయితే రైతులందరికీ ప్రయోజనం కలుగుతుంది. పంటలకు సాగు నీరందుతుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి.

రాజకీయాలకతీతంగా సహకరించాలి..

- ఎంకే ముజీబొద్దిన్, డీసీఎంఎస్ చైర్మన్



జిల్లాకు మేలు చేకూర్చే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టడానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. గతంలో పర్యావరణ అనుమతులు పొందకుండానే ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలుపెట్టడం వల్లే సమస్యలు ఎదురయ్యాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అన్ని అనుమతులు పొందడం ద్వారా ప్రాజెక్టులకు ఆటంకాలు లేకుండా కార్యక్రమాలు చేపడుతోంది. ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. గతంలో కరెంటు కష్టాలు ఉండేవి. కరెంటు సమస్యను అధిగమించాం. సాగునీరందితే కరెంటు అవసరం కూడా తగ్గుతుంది. ప్రాజెక్టును వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలి.

వైఎస్సార్ కలల ప్రాజెక్టు..

- జమునా రాథోడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు



కామారెడ్డి ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకువచ్చి రైతుల సాగునీటి కష్టాలు తీర్చడానికి అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ కామారెడ్డిలో ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. మండలి విపక్ష నేత షబ్బీర్‌అలీ ఈ ప్రాజెక్టు కోసం ప్రయత్నాలు చేశారు. వైఎస్సార్ కలల ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టడం అభినందనీయం. మంచి కార్యక్రమం చేస్తున్నపుడు సహకరిస్తాం. భూ నిర్వాసితులు నష్టపోకుండా వారికి ప్రభుత్వం తగు పరిహారం అందించి ఆదుకోవాలి.

అభిప్రాయ సేకరణ వాయిదా వేయాలి..

- పస్య పద్మ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : పర్యావరణ పరిరక్షణ చట్టం సవరణల ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. ప్రాజెక్ట్ పనుల మీద రిపోర్టు తయారు చేసి ముందుగా ప్రజల ముందు పెట్టాలి. ప్రాజెక్ట్ నిర్వాసితులకు 30 రోజుల ముందు పర్యావరణ ప్రభావ నివేదికను అందించాలి. కానీ ఇవేవీ జరగలేదు. అందుకే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి. నివేదిక ముసాయిదా తెలుగులో లేదు. సారంశం మాత్రమే తెలుగులో వెబ్‌సైట్‌లో పెట్టారు. అధ్యయన ప్రాంతాల గురించి శాస్త్రీయ సమాచారం లేదు. ఈ ప్రాజెక్ట్‌లో జరిగే పర్యావరణ పరిణామాల మీద అంచనాలు లేవు. 13 జిల్లాలోని 1527 గ్రామాలు వాటిలోని 6968 కుటుంబాలు ప్రాజెక్టు వల్ల నష్టపోయాయని అని నివేదిక చెబుతోంది. ఆయా కుటుంబాల వివరాలు నష్టపరిహారం, పునారవాసం గురించిన వివరాలు లేవు. ముసాయిదా ప్రజలకు అందుబాటులో, అర్థమయ్యే తెలుగుభాషాలో పూర్తి వివరాలతో ప్రజల ముందు ఉంచడానికి సమయం పడుతుంది. కాబట్టి ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి.

...తో ...ం

...సం
...చేయాలి
...లు



కలెక్టర్, జేసీలతో కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది




కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు



వినతిపత్రం ఇస్తున్న గర్గుల్ గ్రామస్తులు

సాక్షి, కామారెడ్డి :

సాగునీటి కోసం దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేస్తున్న జిల్లా రైతాంగానికి మేలు చేకూర్చే కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని, ప్రాజెక్టు నిర్మాణంతో భూములు కోల్పోయే రైతాంగానికి న్యాయం చేయాలని బుధవారం కామారెడ్డిలో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో పాల్గొన్నవారంతా ముక్తకంఠంతో కోరారు. కామారెడ్డి పట్టణ సమీపంలోని దేవునిపల్లి శివారులో గల లక్ష్మీదేవి గార్డెన్‌లో కలెక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీకి సంబంధించిన ఎస్ఈ వేణు, ఈఈ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెలే హన్మంత్‌షిందే, జడ్పీ చైర్మన్ దఫెదార్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దిన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు కిష్టాగౌడ్, చంద్రారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నంద రమేశ్, గంగ్ర మధుసూధన్‌రావ్, రాజేశ్వర్‌రావ్, గ్యారలక్ష్మి, ఎంపీపీలు మంగమ్మ, సుదర్శన్, ఏఎంసీ చైర్మన్లు రాజమణి, అమృతరెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్యాంరావ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో 75 మంది మాట్లాడగా అందరూ దాదాపు ప్రాజెక్టును నిర్మించాలని కోరారు. 106 మంది వినతిపత్రాలు అందించారు. కాగా టీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల నేతలు ప్రాజెక్టును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు వల్ల జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయితే భూసేకరణ సందర్భంలో భూములు కోల్పోయే రైతులకు పూర్తి న్యాయం జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.



...లు
...సా
...
...స్తు
...న్నో
...కు
...ష్టం.
...త్రికి

రైతుల కళ్లల్లో ఆనందం చూస్తాం..

- సంపత్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : మా లింగంపేట మండలంలో పనులు పూర్తయితే మోతె ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని 29వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతుంది. గ్రామాలన్నీ సస్యశ్యామలం అవుతాయి. మోతె ప్రాంతం కరువు పీడిత ప్రాంతమైనందున ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామాల్లోని చెరువుల్లోకి సమృద్ధిగా నీరు వస్తుంది. దీంతో చెరువు కట్టల వెంబడి ఈత చెట్లను నాటుకోవచ్చు. గౌడ కులస్తులకు ఉపాధి పెరుగుతుంది. మత్స్య పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతుంది. అన్ని రకాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉపయోగకరంగానే ఉంటుంది. పనులు వేగవంతవం చేసి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలి.

నిజాంసాగర్‌కు సమృద్ధిగా నీరు..

- సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు, బాన్సువాడ



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : బాన్సువాడ ప్రాంతంలోని ఆరు మండలాలు నిజాంసాగర్ ప్రాజెక్ట్‌పైనే ఆధారపడి ఉన్నాయి. కర్ణాటకలో అక్రమ ప్రాజెక్ట్‌లు నిర్మించడంతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిండడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులతో నిజాంసాగర్‌కు సంవృద్ధిగా నీరు వస్తుంది. దీంతో ఈ ప్రాంతంలో రెండు పంటలు పండుతాయి. 4,700 ఎకరాలకు లాభం చేకూరుతుంది. అడ్డుకునేందుకు సాకులు చెబుతు కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలి.

ఫలితం ప్రశ్నార్థకమే..

- శ్రీధర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఇంజనీర్, భిక్కనూరు



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : ఈ ప్రాజెక్ట్ పనులు పర్యావరణ అనుమతుల కోసం 12 ఏళ్లుగా ఆగిపోయాయి. కామారెడ్డి ఎత్తైన ప్రాంతం. అంత దూరం నుంచి కామారెడ్డికి నీళ్లు తీసుకురావడమంటే పర్యావరణానికి కచ్చితంగా హాని ఉంటుంది. దీనికంటే చిన్ననీటి వసతులను మెరుగుపర్చుకోవడం ఉత్తమం. బడ్జెట్‌లో 22 ప్యాకేజీ పనుల విషయంలో ఒక్కో ఎకరానికి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలు ఖర్చువుతోంది. ఇంత ఖర్చుపెట్టి పనులు పూర్తి చేస్తే ఫలితం ఏ విధంగా ఉంటుందో కూడా ప్రశ్నార్థకమే. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టడం కూడా వృథా కావచ్చు. ప్రాజెక్ట్ పనులు ఇప్పట్లో పూర్తవుతాయనే నమ్మకం లేదు.

ఎకరాకు రూ.12 లక్షలు చెల్లించాలి..

- నారాయణ్‌రావు, రైతు బ్రహ్మాజివాడి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.12 లక్షలు చెల్లించాలి. ఎత్తిపోతల పథకం ద్వారా కామారెడ్డి ప్రాంతానికి 200 టీఎంసీల నీరు రావడం సంతోషంకరం. కామారెడ్డి ప్రాంతం ఎత్తైన ప్రదేశంలో ఉంది. ఇక్కడికి కాళేశ్వరం నుంచి నీరు తీసుకు రావడంతో ఈ ప్రాంతమంతా సాగునీరంది పంటలు బాగా పండుతాయి.

జిల్లా అభివృద్ధి చెందుతుంది..

- డాక్టర్ వి.శంకర్, తెరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : తెలంగాణలో గోదావరి, కృష్ణా నదులు పారుతున్నా.. రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేపట్టడం సంతోషకరం. సాగునీరందితే రైతులతో పాటు కూలీలు, ఇతర వృత్తుల వారికి మేలు జరుగుతుంది. తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుంది. భూములు కోల్పోయే రైతులకు సంతృప్తికరమైన పరిహారం అందించాలి.

‘లక్ష్మి’ కరుణించింది..


లక్ష్మి కాలువ హెడ్‌రెగ్యులేటర్ వరకు చేరిన నీరు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో హైలెవల్ కాలువగా పిలువబడే లక్ష్మి కాలువకు నీరందలంటే ప్రాజెక్ట్ నీటి మట్టం 1064 అడుగులకు చేరితే అధిక ప్రవహంతో కాలువలో నీటి విడుదల కొనసాగుతుంది.ప్రాజెక్ట్‌లో 1063 అడుగుల నీటి మట్టం నుంచే కాలువ ద్వారా స్వల్పంగా నీటి విడుదల చేపట్టవచ్చు. ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటి మట్టం 1068 అడుగులకు చేరుకుంది.దీంతో ఆయకట్టు రైతులు లక్ష్మి కరుణించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లిఫ్ట్ లేకుండ నీటి సరఫరా చేపట్టవచ్చు అని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లిఫ్ట్ నీళ్ల పోకుండా అడ్డ పోసిన మట్టి లేకుండ ఉంటే ఇది వరకే కాలువలోకి నీరు వచ్చేదని రైతులు అంటున్నారు.ఆయకట్టు రైతులకు, తాగు నీటి అవసరాలకు భరోసా కలిగింది. నీరు లేక ఎండుతున్న పంటలకు వర్షం ఊరట నిచ్చింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలైన కాకతీయ కాలువ, సరస్వతి కాలువలకు ప్రాజెక్ట్ నీటి మట్టం 1045 అడుగుల వరకు నీటి సరఫరా చేపట్టవచ్చు. లక్ష్మి కాలువకే 1064 వరకు చేపట్టరాదు. దీంతో కాలువ ఆయకట్టు రైతులు ఎప్పుడు ఆందోళన వ్యక్తం చేసేవారు.లక్ష్మి కాలువ ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందేల ప్రాజెక్ట్‌లో 1045 అడుగుల నీటి మట్టం వద్ద లిఫ్ట్ నిర్మించారు. పనులు పూర్తియినా ట్రయల్‌రన్ చేసి వదిలేశారు. నీటివిడుదల కోసం ఆయకట్టు రైతులు డిమాండ్ చేసిన లిఫ్ట్ నుంచి నీటి సరఫరాను అధికారులు చేపట్టలేదు. ప్రస్తుతం లిఫ్ట్ అవసరం లేకుండనే లక్ష్మి కాలువ ద్వార నీటి విడుదల చేపట్టే అవకాశం ఏర్పాడింది. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి 30 నుంచి 40 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో ప్రాజెక్ట్ నీటి మట్టం గురువారం వరకు 1070 అడుగులు దాటే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

50 వేల ఎకరాలు సస్యశ్యామలం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి లక్ష్మి కాలువ ద్వార నీటి విడుదల కొనసాగితే జిల్లాలో 50 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుంది. లక్ష్మి ప్రధాన కాలువ 3.5 కిలోమీటర్లు మాత్రమే. అక్కడి నుంచి నాలుగు ఉప కాలువలున్నాయి. కాలువల ద్వారనే కాకుండ మరో మూడు ఎత్తి పోతల పథకాలకు సాగు నీరందిస్తుంది. ఉప కాలువ –3 పై నిర్మించిన వేంపల్లి, బోదేపల్లి, నవాబు లిఫ్ట్‌లకు నీరందిస్తుంది. ఉప కాలువ –4 ఆధారంగా చౌటుపల్లి హన్మంత్ రెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు.

లిఫ్ట్ నీళ్ల కోసం వేసిన కట్టనే అడ్డు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో 1045 అడుగుల నీటిమట్టం వద్ద నిర్మించిన లక్ష్మి ఎత్తిపోతల పథకం నీరు ప్రాజెక్ట్‌లోకి వెళ్లకుండ హెడ్ రెగ్యులేటర్ వద్ద అప్రోచ్ కాలువకు అడ్డుగా మట్టి కట్ట వేశారు. లిఫ్ట్ ద్వార నీటి సరఫరా జరిగితే నీరు ప్రాజెక్ట్‌లోకి రివర్స్‌లో వెళ్తుంది. ప్రస్తుతం ఆ మట్టి కట్టనే కాలువ నీటికి అడ్డుకట్టగా ఉంది. అడ్డుగా ఉన్న మట్టికట్టను తొలగించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నీటి విడుదల వెంటనే చేపట్టాలని డిమాండ్..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి లక్ష్మి కాలువ ద్వార వెంటనే నీటి విడుదల చేపట్టాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇన్నాళ్లు నీటి నిల్వ లేదని, లిఫ్ట్ ద్వార నీటి సరఫరా చేయడం ఇబ్బంది అని చెప్పిన అధికారులు ప్రస్తుతం కాలువ హెడ్ రెగ్యులేటర్ ద్వార వెంటనే నీటి విడుదల చేసి చెరువులు నింపాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. కాకతీయ కాలువకు తాగు నీటి అవసరాల పేరిట నీటి విడుదల చేపడుతు.. లక్ష్మి కాలువకు నీటి విడుదల చేయకుంటే ఆయకట్టు ఎడారవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీటి విడుదల చేపట్టాలి



లక్ష్మి కాలువ బాగా ఎత్తు మీద ఉన్నది. డ్యాంలో కొన్ని నీళ్ల ఎల్లిపోయిన కాలువలోకి నీళ్ల రావు. వెంటనే సార్లు లక్ష్మి కాలువ ద్వారా నీటి విడుదల చేపట్టాలి. – ముత్యంరెడ్డి, ఆయకట్టు రైతు

ఆనందంగా ఉంది



లక్ష్మి కాలువ వరకు ప్రాజెక్ట్‌లో నీళ్ల రావడం ఆనందంగా ఉంది. నీళ్ల కోసం ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నాం. లిఫ్ట్ అవసరం లేకుండ ఇప్పుడు నేరుగా నీటి సరఫరా చేపట్టవచ్చు. – ఉపెంద్ర ఆయకట్టు రైతు

నిజామాబాద్ నం.1

- గొర్రెల యూనిట్ల పంపిణీలో ప్రథమ స్థానంలోజిల్లా
- పొరుగు జిల్లా జగిత్యాలతోనే మనకు పోటీ
- ఇప్పటివరకు 45 శాతం యూనిట్ల పంపిణీ
- 9,631 యూనిట్లకు గాను 7,200 యూనిట్లకు వాటా ధనం చెల్లించిన లబ్ధిదారులు


ఏర్గట్లలో లబ్ధిదారులకు అందిస్తున్న గొర్రెల యూనిట్లు (ఫైల్)

మోర్తాడ్(బాల్కొండ):

గొల్ల, కుర్మ సంఘాలలోని సభ్యులకు ఉపాధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల యూనిట్ల పథకం అమలులో నిజామాబాద్‌జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే పొరుగు జిల్లా జగిత్యాల్ తోనే పోటీ కొనసాగుతుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. 2017–18 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 9,631 మందిని లబ్ధిదారులుగా లక్కీ డ్రా ద్వారా అధికారులు ఎంపిక చేశారు. ఒక్కో లబ్ధిదారుకు 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేల్‌ను అందించనున్నారు. ఒక యూనిట్‌కు రూ.1.25 లక్షల ధరను ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుడు తన వాటా ధనంగా రూ. 31,250ని చెల్లిస్తే ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ కింద రూ.93,750ను భరిస్తుంది. ఇప్పటి వరకు జిల్లాలో 7,200 లబ్ధిదారులు తమ వాటా ధనంగా ప్రభుత్వంకు రూ.22.50 కోట్లు చెల్లించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు ఈ రోజు వరకు 4,270 యూనిట్లను లబ్ధిదారులకు అందించారు. వాటా ధనం చెల్లించిన లబ్ధిదారులలో ఇంకా 2,930 మందికి గొర్రెల యూనిట్లను కొనుగోలు చేయాల్సి ఉంది. మిగతా యూనిట్లను కొనుగోలు చేయడానికి జిల్లాలోని పలు మండలాల పశు వైద్యులు, ఇతర శాఖల ఉద్యోగులు అనంతపురం జిల్లాలో క్యాంపును నిర్వహిస్తున్నారు. జూన్ 20 నుంచి యూనిట్ల కొనుగోలు మొదలు కాగా మరో రెండు నెలల వరకు యూనిట్ల కొనుగోలు కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. జగిత్యాల్, నిజామాబాద్ జిల్లాల మధ్యనే గొర్రెల యూనిట్ల కొనుగోలులో పోటీ కొనసాగుతుంది. ఒక రోజు కొనుగోళ్లలో జగిత్యాల్ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటే రెండో రోజు కొనుగోళ్లలో మన జిల్లా ముందుంటుంది. లక్ష్యానికి అనుగుణంగా గొర్రెల యూనిట్లను అందించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తామని అధికారులు చెబుతున్నారు.

అందరి సహకారంతో జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుంది

అందరి సహకారంతో గొర్రెల యూనిట్ల కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందజేయడంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుంది. పశు సంవర్ధక శాఖ మండలాల అధికారులు, ఇతర విభాగాల అధికారులు మన జిల్లాకు కేటాయించిన అనంతపురం జిల్లాలో క్యాంపులు నిర్వహిస్తు యుద్ద ప్రాతిపదికన గొర్రెల యూనిట్లను కొనుగోలు చేస్తున్నారు. తక్కువ సమయంలోనే వంద శాతం యూనిట్లను కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందిస్తాం.

– బాలిక్ అహ్మద్, ఓఎస్డీ, గొర్రెల యూనిట్ల పథకం

పసుపులో సస్యరక్షణ చర్యలు

బాల్కొండ:

పసుపు పంట రక్షణకు అనేక సస్యరక్షణ చర్యలు చేపట్ట వచ్చని ఉద్యన శాఖ విస్తీర్ణ అధికారి విద్యాసాగర్ తెలుపుతున్నారు. పసుపు పంటలో నీటి శాతం ఎక్కువ ఐతే ప్రధానంగా దుంపకుళ్లు, దుంప ఈగ, మర్రి ఆకు తెగుళ్ల ఆశిస్తాయి.ఈ తెగుళ్లను నివారించే చర్యలు చేపట్టినట్లయితే రైతులు పంట దిగుబడి పెంచుకోవచ్చని అంటున్నారు


బాల్కొండలో సాగవుతున్న పసుపు పంట

దుంపకుళ్లు..

నీరు అధికంగా నిలిచే లోతైన భూముల్లో దుంపకుళ్లు సమస్య ఎక్కువగా ఉంటుంది. దుంపకుళ్లు పంట విత్తిన నెలన్నర రోజుల నుంచే సోకే ప్రమాదం ఉంది. దీని వలన పసుపు పంటలో ముదురాకులు వాడి, ఎండుతాయి. పసుపు కాండంపై మచ్చలు ఏర్పాడుతాయి. దుంపలు కుళ్లి చెడు వాసన వస్తుంది. వేర్లు కుళ్లి నీరు కారుతుంది.

నివారణచర్యలు..

దుంపకుళ్ల నివారణకు ప్రధానంగా పంట చేనులో నీరు నిల్వ లేకుండ చూడాలి. పంట చేను పూర్తిగా ఆరబెట్టాలి. తెగుళ్ల లక్షణాలు కనిపించిన మొక్క కాండం చుట్టుగా లీటర్ నీటికి ఒక్క గ్రాము రిడోమిల్ కాఫర్, లేదా 2 గ్రాముల క్యాప్టాన్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలి.

దుంప ఈగ...

దుంప ఈగ అక్టోబర్ మాసం చివరి వరకు ఉంటుంది. దీంతో పసుపు మొక్క లేత ఆకులు వాడిపోతాయి. దీంతో దుంప కుళ్లతుంది. అలా పుచ్చిన దుంపలో పురుగులు అధికంగా ఉంటాయి. దీంతో దుంప పూర్తిగా కుళ్లిపోతుంది. పసుపు కొమ్ములకు కూడ వ్యాపిస్తుంది.

నివారణ చర్యలు..

ఎకరం పసుపు పంటకు క్వింటాల్ వేప పిండిని వేయాలి. లేదా 10 కిలోల కార్బో ప్యూరాన్ 3 జి గుళికలను ఇసుకలో కలిపి వేయాలి. 1 మిల్లీ లీటర్ మోనోక్రోటాఫాస్‌ను లీటర్ నీటి వంతున కలిపి పిచికారి చేయాలి.

మర్రి ఆకు తెగులు..

పసుపు పంటలో మర్రి ఆకు తెగులు అధికంగా అంతర పంట మొక్క జొన్న పంట తీసిన తరువాత అధికంగా కనిపిస్తుంది. తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకులపై మచ్చలు ఏర్పాడి ఎండిపోతాయి. దీంతో దిగుబడి తగ్గిపోతుంది.

నివారణ చర్యలు

మొక్క జొన్న పంట కోసిన తరువాత చర్యలు చేపట్టాలి. తెగులు సోకిన ఆకులను కత్తిరించి కాల్చి వేయాలి. లీటర్ నీటికి 1 గ్రామ్ కార్బండీజమ్, లేదా 2.5 గ్రామ్‌ల మ్యాంకోజెబ్ కలిపిన ద్రావణం వేయాలి. 15 రోజులు వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేయాలి.

సోయాబీన్ పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

- నివారణ చర్యలు సూచించిన డీఏవో

సాక్షి ఎఫెక్ట్..

కమ్మర్‌పల్లి(బాల్కొండ): మండలంలోని ఉప్లూర్‌లో సాగవుతున్న సోయాబీన్ పంటను జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ బుధవారం పరిశీలించారు. ‘సోయాబీన్‌పై ఎలుకల దాడి’ అనే శీర్షికన సాక్షిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయశాఖ స్పందించింది. సోయాపంటలను పరిశీలించి ఎలుకలు, పురుగుల బెడదను గుర్తించారు. రైతులకు నివారణకు చర్యలు సూచించారు. ఎలుకల బెడదను నివారించడానికి మొదట చేనులో రంధ్రాలు, బొయ్యలను గుర్తించి ‘సెలాఫాస్’ అనే మాత్రలను వేసి మట్టితో కప్పేయాలన్నారు. పొగా కు లద్దె పు రుగు, కాండం తొలుచు పురు గు నివారణకు అర లీటర్ మోనోక్రోటోఫాస్, అర కిలో బెల్లం ద్రావణం, 5 కి లోల తవుడు కలపిన మిశ్రమాన్ని సా యంత్రం పూట వెదజల్లాలన్నారు. ప ంటల పరిశీలనకు సంబంధిత శాస్త్రవేత్తలను పంపిస్తామని రైతులకు సూ చించారు. ఆయన వెంట భీమ్‌గల్ ఏడీఏ రామారావు నాయక్, ఏవో రామకృష్ణ, నాగేందర్, ఏఈఓలు రాజ్‌కుమార్ ఉన్నారు.


ఉప్లూర్‌లో సోయాబీన్ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్


కిట్టు.. హిట్టు..!

వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.


> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

లై
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఉత్సాహంగా ఆడి పాడారు

మాచారెడ్డి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జోరుగా హుషారుగా విద్యార్థులు బుధవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఫస్టియర్ విద్యార్థులకు సెకండియర్ విద్యార్థులు ఆహ్వానం పలికారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజమౌళి గుప్త, ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్, అధ్యాపకులు జబీఉల్లా, చంద్రశేఖర్, లత, నర్సింలు, అభినయ్ ఉన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచాలి



భిక్కనూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో గోపాల్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించారు. విద్యార్థుల హాజరుపట్టికలో ఎక్కువగా ఉండడం, హాజరైన విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం,కోడిగుడ్లు తక్కువ సైజు లో ఉన్నాయని ఈ విషయాన్ని పీడికి ఫిర్యాదు చేస్తానన్నారు. ఆయన వెంట అంగన్ వాడీ టీ చర్లు, యాదమ్మ, జ్యోతిలు ఉన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయాలి



భిక్కనూరు : మండలంలోని రైల్వేస్టేషన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నర్సింగ్‌రావును ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ బు ధవారం అభినందించారు. ప్రభుత్వవిప్ మా ట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్, రైల్వేస్టేషన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సింగ్‌రావుకు మిఠాయిలు తినిపించారు. గ్రామాభివృద్ధి కమిటీ నేతలు శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, భూమలింగం, నర్సింలు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడతాం



మాట్లాడుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

కామారెడ్డి క్రైం: నెలల తరబడి బల్దియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ లను అధికారులు కట్టడం లేదని ఈ విషయంపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగుడతామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వాటర్ వర్క్స్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐలను కట్టే విషయంలో ఇది వరకే చాలాసార్లు ఫిర్యాదు చేశామన్నారు. ఈఎస్ఐ కంట్రిబ్యూషన్‌ను మున్సిపల్ అధికారులు చెల్లించలేదన్నారు. కంప్యూటర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సంతోష్ అనే కార్మికుడు రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం కామారెడ్డి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, నర్సింగ్‌రావు, అయాజ్‌భేగ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

సెలవు మంజూరు చేయాలని వినతి

కామారెడ్డి రూరల్: సెప్టెంబర్ 1న సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మండలంలో ని చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ లు, హెచ్‌ఎం వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయ లు శివకుమార్, సుదర్శన్, నవీన్‌కుమార్ ఉన్నారు.

కాచాపూర్‌లో..

భిక్కనూరు: భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ సామూహిక సెలవు పత్రాలను హెచ్‌ఎంకు బుధవారం అందజేశారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరంగ శ్రీనివాసచారీ, ఉపాధ్యాయులు డి.శ్రీనివాస్, రామకృష్ణ, బి.శ్రీనివాస్, సరస్వతి శ్రీధర్ తదితరులున్నారు.

కరపత్రాల విడుదల

మాచారెడ్డి : రచయిత, విమర్శకుడు కదిరె కృష్ణ రాసిన బహుజన పుస్తకావిష్కరణ సభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం మాచారెడ్డిలో అంబేద్కర్ యువజన సంఘం నేతలు ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా బాధ్యులు గ్యారబాబయ్య మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు బహుజన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. నేతలు సాడెం నర్సింలు, సంజీవ్, రాజు, సురేష్, శ్రీనివాస్, ప్రవీన్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ సంరక్షణతోనే ఆరోగ్యం



మొక్క నాటుతున్న డీఈవో మదన్‌మోహన్

కామారెడ్డి క్రైం : పర్యావరణ సంరక్షణతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లు పెంచాలని డీఈవో మదన్‌మోహన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వాణి విద్యాలయంలో బుధవారం మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన లైన్‌పార్కును డీఈవో సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ట్రస్మా జిల్లా అధ్యక్షు డు ఆనంద్‌రావు, డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రతినిధులు చారి, కృష్ణమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, పున్నరాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం సభ్యత్వ నమోదు



సభ్యత్వాన్ని నమోదు చేస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో మండల రెడ్డి ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొత్తగా సం ఘం ఏర్పాటు చేసి సభ్యత్వం, కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా కన్వీనర్ నాగర్తి చంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంగుల అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కొలిమి భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రతినిధులు అం జిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, సంఘ అధ్యక్షుడు బ్యాంక్ బా ల్‌రెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డిలు తదితరు లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

అభయాంజనేయ ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రం లోని అశోక్‌నగర్ కాలనీలో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాస ముగింపు సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. రుద్రాభిషేకం, గణపతి, గౌరీపూజ, మహాలింగార్చన, కుంకుమపూజలు, సహ స్ర లింగార్చన జరిపారు. ఆలయ పూజారులు మురళి, అవి నాష్, అశోక్ పంతులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

వ్యాక్సిన్‌పై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

భిక్కనూరు : మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రుబెల్లా వ్యాక్సిన్ పై విద్యార్థులు, గ్రామస్తులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. రుబెలాల వ్యాక్సిన్ వల్ల కలిగే మేలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపాల్‌రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ నందరమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, డీసీసీబి మాజీ చైర్మన్ ఎడ్లరాజిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బూర్ల రేణుకుమార్, ప్రతినిధులు నాగర్తి భూంరెడ్డి, తక్కళ్ల రవీందర్‌రెడ్డి, డాక్టర్ విఠల్‌రెడ్డి, అల్లాడి దర్శన్ మహేందర్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకటేశ్, జగ్గారెడ్డి, శంకరప్ప, రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్‌గౌడ్
ఎంపీడీవో దోమకొండ
అంశం : మరుగుదొడ్ల నిర్మాణం



దోమకొండ:

● మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది?

■ ఉమ్మడి దోమకొండ మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వాటిలో ఇప్పటివరకు 13 గ్రామ పంచాయతీల్లో 100శాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించాం.

● మండలంలో ఏఏ గ్రామాల్లో 100శాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా ఏఏ గ్రామాలు మిగిలి ఉన్నాయి?

■ దోమకొండ మండలంలోని లింగుపల్లి, చింతమాన్‌పల్లి, ముత్యంపేట, గొట్టిముక్కుల, సంఘమేశ్వర్, అంచనూరు గ్రామాలతో పాటు బీబీపేటలోని యాడారం, కోనాపూర్, మ ల్కాపూర్, జనగామ, ఇస్సానగర్, ఉప్పర్‌పల్లి, రాంరెడ్డిపల్లిలో 100శాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. దోమకొండ, అంబారిపేట, బీబీపేట, తుజాల్‌పూర్ నాలుగు గ్రామాలు మిగిలి ఉన్నాయి.

● మిగితా నాలుగు గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

■ దోమకొండ, అంబారిపేట, బీబీపేట, తుజాల్‌పూర్ గ్రామాల్లో వందశాతం నిర్మాణాల కోసం ప్రణాళిక తయారు చేశాం. డ్వాక్రా సంఘాలు, ఐకేపీ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయంలో ప్రణాళిక చేశాం. సెప్టెంబర్ 5వ తేదీ వరకు నిర్మాణాలు పూర్తి చేసి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించేలా చూస్తాం.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1:3:2$
2) $\alpha : \beta : \gamma = 3:2:1$
3) $\alpha : \beta : \gamma = 2:3:1$
4) $\alpha : \beta : \gamma = 1:2:3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరీ మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అధమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అధమ పరావర్తనం
2) అధమ శోషణం, అధమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అధమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళల్లో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 **2) 3** **3) 1**
4) 2 **5) 5** **6) 4**

(7-12):

T V U S R
↑ ↑ ↑ ↑ ↑
M O P Q N

7) 4 **8) 5** **9) 4**
10) 2 **11) 2** **12) 2**

(13-15):



13) 1 **14) 3** **15) 2** **16) 5**
17) 4 **18) 3** **19) 2** **20) 1**

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



'జిల్లాభివృద్ధికి ప్రతిఒక్కరి తోడ్పాటు అవసరం'



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

జుక్కల్: నూతన జిల్లాభివృద్ధిలో ప్రతిఒక్కరి తోడ్పాటు అవసరమని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జుక్కల్‌లోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీఆర్‌టీయూ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నూతన జిల్లా అభివృద్ధిలో విద్యావ్యవస్థ అభివృద్ధికి పీఆర్‌టీయూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నూతన జిల్లాగా ఉన్న కామారెడ్డి జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించినప్పుడే పూర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఏఎంసీ చైర్మన్ సాయాగౌడ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుషాల్, జెడ్పీటీసీ మాధవ రావ్‌దేశాయ్, ఎంపీపీ బస్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులతో పర్యావరణానికి మేలు

– జేసీ సత్తయ్య



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సత్తయ్య

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): మట్టి గణపతులను పూజిస్తే పర్యావరణానికి మంచిదని జాయింట్ కలెక్టర్ సత్తయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న షిరిడిసాయి ఆలయం ఆవరణలో బుధవారం కౌన్సిలర్ ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జేసీ మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మట్టి గణపతులను పూజించేలా అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ శ్రీను, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరిసుష్మ, నాయకులు సల్ల అశోక్ ఆలయ కమిటీ ప్రతినిధులు అల్లం భాస్కర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాలను ఆదుకుంటాం

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): రాష్ట్రంలో జర్నలిస్టు (పాత్రికేయులు, ప్రెస్ ఫొటోగ్రాఫర్స్, డెస్క్) కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ కవిత పేర్కొన్నారు. బుధవారం నగరంలోని న్యూ అంబేద్కర్‌భవన్‌లో నిజామాబాద్ ప్రెస్‌క్లబ్, ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులు చేత ఆమె ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లను కేటాయించిన మొట్టమొదటి ప్రభుత్వం తమదేనని, ఇప్పటికే రూ.60 కోట్లు విడుదల చేశామని చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేతో పాటు తనపై ఉందని, అందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

మాది పని చేసే ప్రభుత్వం

- ప్రజల ఆశీస్సులే కొండంత బలం
- అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
- రుణమాఫీ వర్తించని రైతులను ఆదుకుంటాం
- ఎంపీ కవిత హామీ





మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత, (ఇన్‌సెట్లో) కవిత నోట్లో చక్కెర పోస్తున్న మహిళ

బోధన్: అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీ కవిత తెలిపారు. తమది పని చేసే ప్రభుత్వమని, ప్రజల ఆశీస్సులే తమకు కొండంత బలమని, ఆ ధైర్యంతోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. 'మన ఊరు–మన ఎంపీ' కార్యక్రమం లో భాగంగా ఆమె బుధవారం బోధన్ మండలం సాలూర గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి ఆమె గ్రామంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఎంపీకి గ్రామస్తులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ కవిత.. అనంతరం నిర్వహించిన సభలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

చెరుకు రైతులను ఆదుకుంటాం..

ప్రభుత్వం అమలు చేసిన పంట రుణమాఫీ వర్తించని చెరుకు రైతులను ఆదుకుంటామని ఎంపీ కవిత హామీ ఇచ్చారు. మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న గ్రామాలకు చెందిన 222 మంది రైతులకు సంబంధించి రూ.1.20 కోట్లు త్వరలోనే మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. గర్భిణులు కాన్పు కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకూడదని, ప్రభుత్వ ఆస్పత్రులకే వెళ్లాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, కేసీఆర్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యంత వెనుకబడిన కుల వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇప్పుడు జరుగుతోందని ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తెలిపారు. రూ.45 వేల కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ రైతులకు అండగా ఉన్నారని, చెరుకు రైతులను ఆదుకున్న ఘనత ఆయనదేనన్నారు. సాలూర గ్రామాభివృద్ధికి మూడేళ్ల కాలంలో రూ.82 లక్షలు మంజూరు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం కింద వాటర్ ట్యాంక్‌లు, పైప్‌లైన్‌ల కోసం రూ కోటీ 24 లక్షలు మంజూరుఅయ్యే ,ఆపనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సాలూరతో పాటు మంజీర తీర ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మంజీర పాత వంతెనకు చెక్‌డ్యాం నిర్మాణం కోసం రూ.55 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే నిధులు మంజూరు అవుతాయన్నారు. ఎంపీ కవిత కృషితోనే రూర్బన్ పథకం కింద ఎడపల్లి మండలం ఎంపికైందని, ఈ పథకం కింద మూడేళ్ల కాలంలో రూ.125 కోట్లు నిధులు వస్తాయని ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ, సర్పంచ్ సున్నపు గంగామణి, ఎంపీపీ గంగాశంకర్, జెడ్పీటీసీ అల్లె లావణ్య, ఎంపీటీసీ సభ్యులు సావిత్రి, కళావతి, సొసైటీ చైర్మన్ బుద్దె రాజేశ్వర్, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీతాదేశాయ్, మాజీ ఎంపీపీ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఇందూరు ఫస్ట్

- జిల్లాలో ఎస్సీ సంక్షేమ పథకాల అమలు భేష్
- ప్రత్యేక కార్యదర్శి అజయ్ మిశ్రా కితాబు



వీసీలో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల అమలు, గ్రౌండింగ్‌లో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే ముందుందని ఎస్సీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ మిశ్రా అభినందించారు. వివిధ సంక్షేమ పథకాల అమలుపై ఆయన బుధవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. భూమి కొనుగోలు పథకం, గుడుంబా తయారీ కుటుంబాలకు పునరావాస కార్యక్రమాలు నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. వసతిగృహ కొనుగోలు కమిటీ ద్వారా సామగ్రి, వస్తువుల కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. దళిత మహిళలకు ఉపాధి కల్పించడానికి కృషి చేయాలన్నారు. అయితే, భూ కొనుగోలు చేసిన తరువాత అక్కడ వసతులు కల్పించకపోతే వృథానేనన్నారు. పంపిణీ చేసిన భూముల్లో పంటల సాగుకు రెండు సంవత్సరాల పాటు సబ్సిడీని అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్ పనితీరును మెరుగుపర్చాలన్నారు. దళిత పేదలకు అందిస్తున్న పథకాలను గ్రౌండింగ్ వేగవంతం చేయాలని, ఇందుకు ఈ నెల 31 వరకు గడువు తేదీగా విధించినట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకంలో అనర్హులకు చోటివ్వకుండా, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అట్రాసిటీ నివారణ, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రతీ మూడు నెలలకు ఒక సారి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. వీసీలో ఇన్‌చార్జ్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

'నేరమయ జీవితం వికాసానికి తోడ్పడదు'

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): ఒక వ్యక్తికి మరొకరు ఏ రకంగా నష్టం కలిగించినా చట్టం అంగీకరించదని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించడానికి కోర్టులు అవకాశం కల్పించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సూర్య చంద్రకళ తెలిపారు. బుధవారం సారంగపూర్ జిల్లా జైలును ఆమె తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వివిధ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు, జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఖైదీలలో మంచి మార్పు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. నేరమయ జీవనం వ్యక్తి వికాసానికి తోడ్పడదని, చట్టాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సూర్య చంద్రకళ

గౌరవిస్తూ జీవించాలని ఆమె ఉద్బోధించారు. ఖైదీలు తమను తాము సంస్కరించుకోవడానికి జిల్లా జైలును ఒక వేదికగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఖైదీల హక్కులు, రక్షణకు న్యాయసేవా సంస్థ అండగా నిలుస్తుందన్నారు. జైల్ సూపరింటెండెంట్ కళాసాగర్, జైలర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీ వృద్ధాశ్రమం సందర్శన

సారంగపూర్‌లోని మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి సూర్య చంద్రకళ సందర్శించారు. వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె వెంట సీనియర్ న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్ పాల్గొన్నారు.

కొనసాగుతోన్న ఇన్‌ఫ్లో

బాల్కొండ:

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద బుధవారం ఉదయానికి తగ్గుముఖం పట్టింది. మంగళవారం రాత్రికి 45 వేల క్యూసెక్కుల వరద నీరు రాగా, బుధవారం ఉదయానికి 7500 క్యూసెక్కులకు పడిపోయింది. అయితే, స్థానిక ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన మళ్లీ వరద పెరిగింది. ఉదయం 10 గంటలకు 16 వేల క్యూసెక్కులు రాగా, అది సాయంత్రానికి 18 వేల క్యూసెక్కులకు పెరిగింది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి



శ్రీరాంసాగర్‌లో చేరిన నీరు

మట్టం 1091 (90 టీఎంసీలు) అడుగులు కాగా, బుధవారం సాయంత్రానికి 1068.20 (25.46 టీఎంసీల) నీరు ఉందని అధికారులు తెలిపారు.





బిచ్కుంద: బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన విధులు, పాఠశాల వద్ద మలవిసర్జన చేయరాదు, రూ.500 జరిమానా.. అంటూ ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో అధికారులు రాసి ఉంచారు. అయినా ప్రజల్లో మార్పు రాలేదు. పాఠశాల వద్ద మూత్రం పోస్తుండడంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మలవిసర్జన చేస్తున్నవారికి జరిమానా వేసి అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

ప్రశాంతంగా నిర్వహించాలి

- బాన్సువాడ డీఎస్పీ నర్సింహరావు
- వినాయక ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం

మద్నూర్:

రానున్న గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బాన్సువాడ డీఎస్పీ నరసింహరావు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన అన్ని గ్రామాల గణేష్ మండళ్ల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. మైకుసెట్ పెట్టుకోవాలంటే అనుమతి తీసుకోవాలన్నారు. పేకాట, మద్యం సేవిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. మండపాలకు ట్రాన్స్‌కో అధికారుల వద్ద చలాన్ చెల్లించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి రోజు మండపాలను పరిశీలిస్తారన్నారు. నిమజ్జనం రోజున వరుస ప్రకారం వినాయక విగ్రహాలను తరలించాలన్నారు. ఎస్‌ఐ కాశీనాథ్, డీటీ ప్రమోద్, ఎంపీడీవో నాగరాజు, ఎంపీటీసీ లక్ష్మణ్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ పండిత్‌రావ్ పటేల్, టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దరాస్‌వార్ సాయిలు, వివిధ మండళ్ల నిర్వాహకులు ఉన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

బాన్సువాడ: గణేష్ విగ్రహాలను ప్రతిష్టిస్తున్న నిర్వాహకులు శాంతి భద్రతలకు సహకరించాలని సీఐ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో గణేష్ మండళ్ల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గణేష్ మండళ్ల వద్ద ప్రతి రోజు రాత్రివేళ ఇద్దరు ఉండాలన్నారు. తద్వారా దేవుడి అనుగ్రహంతోపాటు ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. త్వరలో అన్ని మతాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. గణేష్ మండళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం డీడీలు తీసి దరఖాస్తులు చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈఈ సూచించారు. అక్రమ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించవద్దన్నారు. బీజేపీ నేత సాయిరెడ్డి మాట్లాడుతూ గణేష్ మండళ్లకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. నిబంధనలు పెట్టి అనవసరంగా వేధించవద్దన్నారు. సమావేశంలో ఎస్‌ఐ చంద్రశేఖర్, టీఆర్ఎస్ నేతలు ఎర్వల కృష్ణారెడ్డి, ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, బీజేపీ నేతలు శంకర్‌గౌడ్, రీతుసింగ్, విద్యార్థి సంఘం నేత ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

నిర్వాహకులు నిబంధనలు పాటించాలి..

బీర్కూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని బీర్కూర్ తహసీల్దార్ కిష్టానాయక్ మండప నిర్వాహకులకు సూచించారు. బుధవారం బీర్కూర్‌లో ఏఆర్ గార్డెన్‌లో మండలంలోని అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలతో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలకు వివిధ శాఖల అధికారులు వివరించారు. నాయకులు పోగు నారాయణ, బాఖర్, ఇక్బాల్, అరిఫ్, రాచప్ప, శివాజీ పాల్గొన్నారు.

డీజేలు ఏర్పాటు చేయొద్దు..

పిట్లం: మండల కేంద్రంలోని మండల పరిషత్‌లో బుధవారం వివిధ పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, వినాయక మండపాల సభ్యులతో, వివిధ కుల సంఘాలతో శాంతి కమిటీ సమావేశం సీఐ శ్రీనివాస్‌రావ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఉత్సవాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాగాలన్నారు. స్థల యజమానుల వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలు పెట్టవద్దన్నారు. ప్రతి మండప నిర్వాహకుడు రెవెన్యూ, పోలీస్‌శాఖ వారి అనుమతి పొందాలన్నారు. ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ గంగారాం, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, తహసీల్దార్ నర్సింహారావ్, ఎంపీడీవో పర్వన్న, ఎంపీటీసీలు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.





మద్నూర్‌లో ప్రసంగిస్తున్న డీఎస్పీ నర్సింహరావు, బాన్సువాడలో పాల్గొన్న గణేశ్ మండళ్ల నిర్వాహకులు

న్యూస్ బాక్స్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల స్థల పరిశీలన

బిచ్కుంద: మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం బుధవారం తహసీల్దార్ గోవర్దన్ స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని తక్కడ్‌పల్లి వెళ్లే రోడ్డులో గల సర్వే నం. 814 ప్రభుత్వ భూమిని పరిశీలించారు. బిచ్కుందకు మంజూరైన వంద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ భూమి అవసరం ఉంది. దీంతో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇళ్లను అనువుగా ఉన్న స్థలాలను పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ గోవర్దన్ తెలిపారు. ఆయనతో పాటు సర్వేయర్ గోపాల్, వీఆర్‌వో మల్లికార్జున్ సర్వే నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

పిట్లం: మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి మాత ఎదుట చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులతో చిన్నారులకు క్లబ్ సభ్యులు పలక, పుస్తకాలు, పెన్నులు అందించి ఓంకారం రాయించారు. క్లబ్ అధ్యక్షుడు సంతోష్, సభ్యులు రాజు, సంఘప్ప, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

చోరీల నివారణకు సీసీ కెమెరాలు

మద్నూర్: గ్రామాల్లో చోరీల నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని బాన్సువాడ డీఎస్పీ నరసింహరావ్ అన్నారు. మండలంలోని డోంగ్లీలో బుధవారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ ప్రారంభించారు. అనంతరం సీసీ కెమెరాలను విరాళంగా అందించిన శివరాజ్ పటేల్‌కు పోలీసు సిబ్బంది సన్మానించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల్లో రికార్డు అవుతుందని డీఎస్పీ అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కాశీనాథ్, సర్పంచ్ మాధవి పటేల్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శశాంక్‌పటేల్ గ్రామస్తులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వైభవంగా సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠాపన

పిట్లం:

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, శాంతి హోమం నిర్వహించారు. వేద మంత్రాల సాక్షిగా అమ్మ వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పాఠశాల పూర్వ విద్యార్థి కృష్ణప్రసాద్ తాను చదివిన పాఠశాలలో గుర్తుండేలా విగ్రహాన్ని విరాళంగా అందజేశారు. ఎంఈవో దేవిసింగ్, పాఠశాల హెచ్ఎం పన్నాలాల్, ఉపాధ్యాయులు గణేశ్‌రావ్, సంతోష్ రెడ్డి, దయానంద్, కిష్టయ్య, రాందాస్, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీలు జగదీశ్, శోభ, కుమ్మరి రాములు, అంగన్‌వాడీ కార్యకర్తలు, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

పాత విధానం మాదిరిగానే కొనసాగించాలి

బాన్సువాడ టౌన్: పట్టణంలోని డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో ఆరో రోజు ధర్నా చేపట్టారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి మల్లయ్య మాట్లాడుతూ బాన్సువాడ-నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు 420 కిలోమీటర్లు ఉండగా ప్రస్తుతం అదనంగా మరో 104 కిలోమీటర్లు పెంచారన్నారు. గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారని, ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నా ఓటీగా మారుస్తున్నారన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలన్నారు. నాలుగు రోజులుగా ధర్నా చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించుకుంటే నిరవధిక సమ్మె చేస్తామన్నారు. ఈ డిపోలోనే కార్మికులకు పని భారం పెంచుతున్నారన్నారు. ధర్నాలో అన్ని యూనియన్ల నాయకులు గిరిధర్, నారాయణ, హుస్సేన్, శంకర్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

లోకల్ వాయిస్

చెత్తకుండీలు ఏర్పాటు చేయాలి



బిచ్కుంద: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అధికారులు ఆయా వార్డుల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయాలి. కుండీలు లేని కారణంగా ఇళ్ల నుంచి చెత్తను రోడ్డుపైనే వేస్తున్నారు. దీంతో దుర్గంధం వస్తుంది. రోడ్డుపై వెళ్లే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

–శివరాజ్, బిచ్కుంద



వెండితెర



బాన్సువాడ

ఫిదా : మహేశ్వరి (బాన్సువాడ)
జయ జానకి నాయక: వెంకటేశ్వర 11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15

మీ కోసం షీటీంలు రెడీ..



మద్నూర్: కళాశాలలో చదువుతున్న అమ్మాయిలు భయపడకుండా పోలీసు షీటీంలను ఉపయోగించుకోవాలని బాన్సువాడ డీఎస్పీ నరసింహారావ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ రాంసుఖ్ బాల్‌ముకుంద్ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి రోజుల్లో అమ్మాయిలను ఎవరైన ఈవ్ టీజింగ్ చేస్తే తప్పకుండా షీటీంకు తెలియజేయాలన్నారు. పోలీసు డ్రెస్‌లో కాకుండా సివిల్ డ్రెస్‌లో ఉన్న షీటీం సిబ్బంది మాటు వేసి అల్లరిమూకల పని పడతారని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలన్నారు. తాను చిన్నప్పుడు చదువుకోడానికి ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు ఉండేవికావని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

Zone Guide

26న వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

బాన్సువాడ టౌన్: ఈనెల 26న జోనల్ వాలీబాల్ సెలక్షన్ నిర్వహించనున్నట్లు పీఈటీ సురేందర్ తెలిపారు. అండర్-17 బాలుర, బాలికల, అండర్-14 బాలుర, బాలికల జట్లకు ఉదయం 10 గంటలకు కొత్తాబాది ఉన్నత పాఠశాలలో ఎంపిక ఉంటుందన్నారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన క్రీడాకారులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

అనాథ విద్యార్థి జన్మదిన వేడుకలు



పిట్లం: మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ సభ్యులు ఆశ్రమంలో ఓ అనాథ విద్యార్థి సతీష్‌కు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం విద్యార్థులతో కలిసి సతీష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు, కేక్ తినిపించుకున్నారు. లయన్ క్లబ్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ అనాథ విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన, పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనాథ విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు సంజీవ్ రెడ్డి, వేణుగోపాల్, సంఘప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీల అందజేత



బాన్సువాడ టౌన్: పట్టణంలోని శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులకు ఎంపీటీసీ దావుగారి డాకయ్య కుర్చీలు, ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడారు. చిన్నారుల సౌకర్యార్థం కుర్చీలు, ఫ్యాన్లు అందజేశామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం చిన్నారులకు ప్రతి రోజు అందించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భవాని ప్రసాద్, గణేష్ ఉన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి



రైస్‌మిల్లును తనిఖీ చేస్తున్న డీటీ బాలలక్ష్మి

బీర్కూర్: రేషన్ డీలర్లు సరుకుల పంపిణీలో ప్రజలకు ఇబ్బంది రాకుండా సమయపాలన పాటించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ బాలలక్ష్మి సూచించారు. బుధవారం ఆమె మండల కేంద్రంలోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేశారు. త్వరగా బియ్యం పట్టి ఎఫ్‌సీఐకి అందించాలని మిల్లర్లకు సూచించారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ కిష్టానాయక్ ఉన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోండి

జుక్కల్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టకపోతే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శంకర్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పడంపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి ఆదాయం పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, రేషన్ డీలర్లు, క్షేత్ర సహాయకులు తమ ఇళ్ల ముందు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మాణం చేపట్టకుంటే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరుగుదొడ్లు లేని ప్రభుత్వ సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచన, పంచాయతీ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందిస్తున్న ఎంపీ బీబీపాటిల్

పిట్లం: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును మండలానికి చెందిన కుమ్మరి శాంతరవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీపాటిల్ అందజేశారు. బుధవారం నారాయణఖేడ్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎంపీ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి కింద రూ.60 వేల చెక్కును కుమ్మరి శాంత కుటుంబ సభ్యులకు అందించారు. రవీందర్‌రెడ్డి అనారోగ్యం వివిధ ఆస్పత్రుల్లో చేయించుకున్న చికిత్సకు భారీగా ఖర్చు కావడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అన్ని రకాలుగా ఆదుకోంటుందన్నారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జగదీష్, రాంచందర్‌రెడ్డి, సురతెరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒకటిన సామూహిక సెలవు కావాలి



హెచ్ంఎంకు సెలవు పత్రాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

పిట్లం: మండలంలోని తిమ్మానగర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం కొనసాగించాలని నిరసన తెలుపుతూ సెప్టెంబర్ ఒకటిన సెలువు కావాలని పాఠశాల హెచ్ఎం బాలప్రసాద్‌కు సెలవు పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి పోవాలని కోరుతూ ఈ సెలవు పత్రాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూలక్ష్మి, జయశ్రీ, భవ్య, రాజశేఖర్, సంఘమేశ్వర్, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయం'



నియామక పత్రం అందిస్తున్న కాసుల బాలరాజు

బీర్కూర్: రానున్న ఎన్నికల్లో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాలరాజు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని అన్నారంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలన్నారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజాగౌడ్‌ను, ఉపాధ్యక్షుడిగా కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా సాయిలు, కార్యవర్గ సభ్యులుగా దేశాయి పోచయ్య, తోట శివరాజ్, దేగ్లూర్ భాస్కర్, హన్మంత్‌రెడ్డి, నీరడి విఠల్, రాజు, నాగారం సాయిలు, విఠల్ రెడ్డి, రాంరెడ్డి, నగేషును ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పోగు నారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇక్బాల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంతురాం కాశీరాం, పుల్లెని పీరయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



గంగాప్రసాద్
ఆర్ఐ, రెవెన్యూ
అంశం : రేషన్ సరఫరా

బిచ్కుంద:

- రేషన్ సరుకులు డీలర్లు ఎప్పటి వరకు పంపిణీ చేయాలి?
- రేషన్ షాపు ద్వారా నిత్యావసర సరుకులు ప్రతి నెల 15వ తేదీ వరకు డీలర్లు పంపిణీ చేయాలి. ప్రతి రోజు షాపు తెరిచి ఉంచాలి.
- ఇసుక అనుమతులు ఇస్తున్నారా?
- ప్రభుత్వ పనులకు, వ్యక్తిగత ఇళ్ల నిర్మించుకుంటున్న వారు బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో సీనరేజ్ చార్జీలు చెల్లిస్తే ట్రాక్టర్లకు అనుమతులు ఇస్తున్నాం.
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయా?
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టి ఉన్నత అధికారులకు నివేదికలు పంపిస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులకు డబ్బులు అందుతున్నాయి.
- ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయా?
- అసైన్‌మెంట్, ఇతర ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైతే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకుంటున్నాం. ప్రస్తుతం సర్వేలు కూడా కొనసాగుతున్నాయి.





గాంధారి: మండల కేంద్రంలోగల ప్రభుత్వ పాఠశాల గేటు వద్దనే చెత్త వేయడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మధ్యాహ్న భోజనంపై వాలి విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చెత్తకుప్పను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

మట్టి గణపతులు మేలు



ఎల్లారెడ్డిరూరల్: మట్టి గణపతులను తయారు చేసిన విద్యార్థులు



లింగంపేట: మట్టి గణపతులు తయారు చేస్తున్న శ్రీకాంత్



తాడ్వాయి : ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు

ఎల్లారెడ్డిరూరల్: వాతావరణంలో కలుషితాన్ని తగ్గించాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించంచాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రమేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతులను తయారు చేసి, తయారు చేసే విధానాన్ని వారికి నేర్పించారు. అనంతరం మట్టితో తయారు చేసిన గణపతులను విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అందజేశారు. మట్టి గణపతులు ప్రతిష్టించేవారు అటవీశాఖ కార్యాలయంలో నుంచి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, రాజశేఖర్ ఉన్నారు.

పంపిణీకి సిద్ధం

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన యువ యూత్ ఆద్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయనున్నట్లు యువ యూత అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్ తెలిపారు. 2000 మట్టి గణపతులు వినాయక చవితికి ఉచితంగా పంపిణీ చేయడానికి తయారు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు పండగ రోజు మట్టి గణపతులను ఉంచితంగా పొందవచ్చన్నారు.

తాడ్వాయి: మండల కేంద్రంలోని హరిజన వాడలో గల ప్రాథమిక పాఠశాలలో బుధ వారం విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.ఎచ్ఎం తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

'రైతులు కోరితే నీటి విడుదలకు సిద్ధం'

నాగిరెడ్డిపేట: ఆయకట్టు రైతులంతా కోరుకున్నట్లయితే పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడానికి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డితోపాటు అధికారులు సిద్ధంగా ఉన్నారని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పోచారంనీటి విడుదలపై ఎంపీపీ ఊశమ్మ, జడ్పీటీసీ నారాయణలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైఎస్ఎంపీపీ మధుకర్, మాల్తుమ్మెద సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఫోరంల మండలాధ్యక్షులు సిద్ధయ్య, ప్రభుగౌడ్‌తోపాటు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



ఎల్లారెడ్డి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు మోటుకూరి జగదీశ్వర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలోని 30 మంది పేద విద్యార్థులకు రూ.100 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, వెంకటేశం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మహిళలకు రుణాలు ఇప్పించాలి

తాడ్వాయి: మహిళ పొదుపు సంఘాలను రుణాలను ఇప్పించాలని ఏరియా కోఆర్డినేటర్ రమేశ్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు మానస బాయి అధ్యక్షతన గ్రామ సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా మహిళలకు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా అర్హులైన గ్రూపులు ఉంటే వారికి కూడా శ్రీనిధి రుణాలను ఇప్పించేలా చూడాలన్నారు. అలాగే శ్రీనిధి ద్వారా 1000 కుటుంబాల రైతులకు పాడి గేదేలను ఇప్పించడానికి నిర్ణయించామన్నారు. గ్రామాలలో100శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఏపీఎం రాజేందర్, రాజిరెడ్డి, సురేష్, సంగమేశ్వర్, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల సామగ్రి పంపిణీ

లింగంపేట: ముంబోజీపేటకు చెందిన మరుగుదొడ్ల 50 మంది లబ్ధిదారులకు బుధవారం సర్పంచ్ గుర్రం కిష్టయ్య సామగ్రిని పంపిణీ చేశారు. కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సభకు వెళ్లిన రైతులు

గాంధారి: కొత్త ప్రాజెక్టుల నిర్మాణకోసం ప్రభుత్వం పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతోంది. బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ సభకు ముదెల్లి గ్రామానికి చెందిన రైతులు మోహన్ యాదవ్, వెంకటీ, రవీందర్ రావు, రాములు,లక్ష్మాగౌడ్, భాస్కర్, సంఘమేష్, రాజు, కిషన్‌రావు, గులాం, అలీ, మొగులయ్య తదితరులు తరలి వెళ్లారు.

పిల్లలకు రూబెల్లా టీకాలు

తాడ్వాయి: చందాపూర్, సంగోజీవాడి, కాలోజివాడి, బ్రాహ్మణపల్లి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలో బుధవారం రుబెల్లా టీకాలను వేశారు. మండల వైద్యాధికారి రవీందర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సీతాకుమారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మండల సమాఖ్య కార్యవర్గం

తాడ్వాయి: మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శాంతాబాయి(ఎండ్రియాల్), ఉపాధ్యక్షురాలిగా యశోద బాయి(సంగోజీవాడి), కార్యదర్శిగా కవిత(కాలోజీవాడి), సహాయ కార్యదర్శిగా సాయవ్వ(చిట్యాల), కోశాధికారిగా(నర్సవ్వ(తాడ్వాయి)ను ఎన్నుకున్నారు.

మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

లింగంపేట: 16 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో, తండాల్లో మూడవ విడత హరిత హారంలో భాగంగా మొక్కలు నాటడం వేగవంతం చేయాలని ఎంపీడీవో శంకర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఏల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలు నాటాలన్నారు. ఈవోపీఆర్డీ వెంకటేశం, ఏపీవో రజని, ఈసీ పూర్ణచందర్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

జాబ్ కార్డులతో ఆధార్ లింకు చేయాలి

తాడ్వాయి: జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి అధార్ నంబర్ లింకు చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్నికూడా విజయవంతం చేయాలన్నారు. మం బుధవారం ఫీల్డు అసిస్టెంటుల సమావేశం నిర్వహించారు. ప్రతి గామంలో 40వేల మొక్కలను తప్పని సరిగా నాటేలా చూడాలన్నారు. కూలీలు తప్పని సరిగా బ్యాంకు ఖాతాలు తీయాలన్నారు. వచ్చే నెల నుంచి బ్యాంకు ఖాతాలో కూలీ డబ్బులను వేయడం జరుగుతుందన్నారు. మరుగు దొడ్ల పనులు కూడా వేగ వంతం చేయాలన్నారు. ఫీల్డు అసిస్టెంటులు, సక్రమంగా పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపివో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంటులు ఆనంద్, స్వామి, లింగం ,వివిధ గ్రామాల ఫీల్డు అసిస్టెంటులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

తాగునీటి ట్యాంకు నిర్మించాలి



లింగంపేట: తండాలో 20 కుటుంబాలు నివాసం ఉంటున్నాం. ఇప్పటి వరకు తాగు నీటికి ట్యాంకు నిర్మించ లేదు. వ్యవసాయ బోరు బావుల నుంచి నీరు తెచ్చుకుంటున్నాం. అధికారులు స్పందించి తాగునీటి ట్యాంకు నిర్మించి నీరు సరఫరా చేయాలి.

- పూల్‌సింగ్, సురాయిపల్లి తండా

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: లై
11.00, 2.00, 6.00, 9.00

సర్వీస్ రోడ్డుకు మోక్షం లేదా?



సదాశివనగర్: మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డు మిషన్‌భగీరథ పైప్‌లైన్ నిర్మాణంలో భాగంగా ధ్వంసం అయ్యింది. కామారెడ్డి వైపు నుంచి నిజామాబాద్‌కు సర్వీస్ రోడ్డు గుండా వచ్చే ఆర్టీసీ బస్సులు ప్రమాదం అంచున వస్తున్నాయి. రోడ్డు అధ్వానంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గురుస్వామి పాదయాత్రకు ఘనస్వాగతం



సదాశివనగర్: ముస్తాబాద్‌కు చెందిన అయ్యప్ప గురుస్వామి రాజు ఆధ్వర్యంలో బాసర నుంచి శబరిమలకు 25 మంది అయ్యప్ప దీక్షాపరులతో చేపట్టిన పాదయాత్ర బుధవారం సదాశివనగర్‌కు చేరుకుంది. అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు.

కార్యవర్గం ఏర్పాటు

సదాశివనగర్ : బీసీ ఐక్యవేదిక గ్రామ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదాశివనగర్ గ్రామ బీసీ ఐక్యవేదిక కన్వీనర్‌గా వరికెల కమలాకర్ రావ్, కో–కన్వీనర్‌గా దుబ్బాక ఆశన్న, కోశాధికారిగా చిల్క శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నాయిని సాయన్న, పాపనొల్ల బీరయ్య, ప్రధానకార్యదర్శులుగా కొత్తింటి నర్సాంలు, సుభాష్‌గౌడ్, సలహాదారులుగా వడ్ల రాజేందర్, బంజ శివకుమార్, వడ్ల మురళి, కటికె రమేశ్, బొంబాయి మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా పోసాని దుర్గయ్య, కుమ్మరి రాజయ్య, బంజ రాజయ్య, అవుసుల చంద్రశేఖర్, మంగళి సాయిలు, చౌకి నాగరాజులను ఎన్నుకున్నారు.

హరితహారంపై కళాజాత



రామారెడ్డి: గిద్ద హైస్కూల్‌లో బుధవారం హరితహారం, మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులు పాటలు పాడుతూ అవగాహక కల్పించారు. మండల విద్యాధికారి యోసేప్ పాల్గొన్నారు.

ట్రస్ట్‌సేవలు అభినందనీయం

నాగిరెడ్డిపేట : కొంతకాలంగా గోర్టీ ఈశ్వర ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవలు ఎంతో అభినందనీయమని ఆర్డీవో దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గోపాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి టాపర్లు కొర్పోత్ సంధ్యకు, తలకొక్కుల రామకృష్ణకు ట్రస్ట్ ద్వారా రూ.5వేల చొప్పున నగదు పురస్కారం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గోపాల్‌పేట హైస్కూల్ పాఠశాలలో గతంలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఉషబాల ఆమె భర్త పవన్‌కుమార్‌తో కలిసి గోర్టీ ఈశ్వర ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ట్రస్ట్ ప్రతినిధి తిరుపతిరెడ్డి విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. తహశీల్దార్ మంత్రునాయక్, ఎంఈవో గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం గంగాధర్‌గౌడ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయరాంరెడ్డి,ఫణికుమార్ పాల్గొన్నారు.



పురస్కారం అందజేస్తున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు

ఎల్లారెడ్డి: పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు సుప్ప, నజ్మాలకు రూ.5వేల చొప్పున ట్రస్టు సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్, ఎంఈవో వెంకటేశం ఉన్నారు.

సామూహిక సెలవు ఇవ్వండి

నాగిరెడ్డిపేట: నూతన పెన్షన్ విధానంను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోసం టీఎస్‌సిపిఎస్‌ఈఏ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్, అవినాష్ ఆధ్వర్యంలో బుధవారం పలువురు ఉపాధ్యాయులు నాగిరెడ్డిపేట ఎంఈవో గోవర్ధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. టీఎస్‌సిపిఎస్‌ఈఏ నాయకులతో పాటు మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు జయరాంరెడ్డి, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు సెప్టెంబరు ఒకటిన మూకుమ్మడి సెలవు కోసం ఎంపీడీవో సాయాగౌడ్‌కు సెలవు పత్రం ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

మొక్కలు నాటిన రైతులు

తాడ్వాయి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం శభరి మాత గ్రామ రైతు సంఘం రైతులు సుమారు 1000మొక్కలను నాటారు. మండల కేంద్రంలోని ఊరగట్టుపై గల హన్‌మాన్ విగ్రహం వద్ద కూడా మొక్కలను నాటారు. ప్రిన్స్‌పల్ అశోక్, అధ్యాపకులు, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సర్పంచ్

లింగంపేట: ఎక్కపల్లి తండాలో బుధవారం సర్పంచి బన్నిసక్క పొలంగట్లపై మొక్కలు నాటారు. తండాకు చెందిన మాలోత్ రతన్‌నాయక్ పొలం గట్లపై 1000 మొక్కలు నాటినట్లు సర్పంచ్ తెలిపారు. ఎఫ్‌ఏ సతీష్, రవి, మోహన్ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

సదాశివనగర్: మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కుప్రియాల్ గ్రామ సర్పంచ్ స్వరూప సూచించారు. బుధవారం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడారు. ఉప సర్పంచ్ సాయాగౌడ్, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ కాటిపల్లి రవీందర్ రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ నాగరాజు, సీసీ అంజనేయులు పాల్గొన్నారు.

గాంధారి: సెప్టెంబర్ నెలాఖరు వరకు మండల పరిదిలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో సాయాగౌడ్ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఈ నెలాఖరు మొక్కలు నాటిని కూలీ డబ్బులు చెల్లించాలన్నారు. ఏపీవో నరేందర్, ఈసీ హరిబాబు, ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ఏఎల్‌ఎన్ స్వామి, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసే గ్రామాలు..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల, గూడెం ప్రాథమిక పాఠశాల, ఎర్రమన్న కుచ్చ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల, జేబీఎస్ ప్రాథమిక పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్లను వేయనున్నట్లు డాక్టర్ దివ్య తెలిపారు. తప్పకుండా వేయించాలని కోరారు.

గాంధారి మండలంలో..

గాంధారి: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ ఇస్తారు. పేట్‌సంగెం బీఆర్‌పల్లి మండల పరిషత్ పాఠశాల, ఔట్‌రిచ్, తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల, ఔట్ రిచ్, పల్లెల మడుగు తండా, మాతుసంగెం తండా, పేట్‌సంగెం జెడ్పీ ఉన్నత పాఠశాల, రాంలక్ష్మణ్‌పల్లి ప్రాథమిక పాఠశాల, ధన్‌సింగ్ తండా, మాతుసంగెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థుకు వాక్సినేషన్ చేస్తామని మండల వైద్యాధికారి వీరేందర్ లె లిపారు.

నేడు ఏడు గ్రామాలలో..

తాడ్వాయి: తాడ్వాయి మండలంలోని చిట్యాల, సంతాయిపేట్, సోమారం, రాజంపేట మండలంలోని అన్నారం, ఆర్గొండ, భస్వన్నపల్లి, కొండాపూర్, గుండారం గ్రామాలలో గల అంగన్‌వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లందరికి గురువారం రుబెల్లా వాక్సిన్ వేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి రవిందర్‌రెడ్డి న్నారు. పిల్లలకు తప్పకుండా వేయించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి: ఓపెన్ టెన్త్, ఇంటర్ మీడియట్‌లలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ వెంకట రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 4వ తేదీలోగా అడ్మిషన్లు పొందాలని తెలిపారు. వివరాలకు 9440498657 నెంబరులో సంప్రదించాలని అన్నారు.

ఇంటర్వ్యూ

ఆనంద్
ఈవోపీఆర్డీ
అంశం : జీపీ సమస్యలు



గాంధారి:

- మండలంలో ఎన్ని గ్రామ పంచాయతీలున్నాయి?
- మండలంలో 19 గ్రామ పంచాయతీలున్నాయి.
- ఎంత మంది పంచాయతీ కార్యదర్శులున్నారు?
- తొమ్మిది మంది కార్యదర్శులున్నారు.
- చెత్త సైకిళ్లను వినియోగిస్తున్నారా?
- సగానికి పైగా వినియోగిస్తున్నారు. గ్రామాల్లో చెత్త రిక్షాలను తోలడానికి కూలీలు ముందుకు రావడంలేదు.
- తాగు నీటి సరఫరా ఎలాఉంది?
- ఏ గ్రామంలో కూడా తాగు నీటి కొరత లేదు.
- తాగు నీరు ఎలా సరఫరా చేస్తున్నారు?
- కొన్ని గ్రామాల్లో నీటి ట్యాంకులున్నాయి. నీటి ట్యాంకులు లేని గ్రామాల్లో బోరుల ద్వారా నేరుగా సరఫరా చేస్తున్నాం.
- క్లోరినేషన్ చేస్తున్నారా?
- క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేస్తున్నాం. అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంది.
- హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?
- హరితహారంలో 4.49 లక్షల మొక్కలు నాటాం.
- ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారా?
- 2017–18 ఆర్థిక సంవత్సరంలో 19 గ్రామ పంచాయతీల్లో రూ.52.4 లక్షలు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉంది. జూలై వరకు రూ.6.6 లక్షలు వసూలు చేశాం.

సామాజిక వైద్యుడు అశోక్

- పరిశోధనల్లో నిత్య విద్యార్థి
- సామాన్యుడి కోసం షుగర్‌వ్యాధిపై పుస్తకం
- ఆదర్శంగా నిలుస్తున్న మట్టిబిడ్డ



డయాబెటిస్ వ్యాధిపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కామారెడ్డి ఐఎంఏ వైద్యులు (ఫైల్)

సాక్షి, కామారెడ్డి :

ఆయన పుట్టి పెరిగింది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో... కష్టాలెన్నింటినో అధిగమించి కన్నవారి కలలను నిజం చేస్తూ వైద్యవృత్తిని చేపట్టాడు. వైద్య రంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ఎన్నో పరిశోధనలు చేశాడు. ప్రధానంగా డయాబెటిస్, థైరాయిడ్, ఇతర హార్మోన్లకు సంబంధించిన సమస్యలపై ఆయన చేసిన పరిశోధనలు వైద్యరంగంలో మంచి గుర్తింపును తెచ్చాయి. తాను నేర్చుకున్న వైద్య విద్య సామాన్యునికి ఉపయోగపడాలనే తపనతో 'మీ షుగర్ వ్యాధి గురించి తెలుసుకోండి.. ఆనందంగా జీవించండి' అన్నపేరుతో తెలుగులోనూ, 'నో యువర్ డయాబెటీస్ ఫర్ ఎ హ్యాపీ లైఫ్' అనే పేరుతో ఇంగ్లీషులోనూ అందరికీ అర్థమయ్యేలా పుస్తకాలను వెలువరించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ అశోక్ వెంకటనర్సు పదో తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. కామారెడ్డిలో ఇంటర్, వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో మెడిసిన్, కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావ్ వైద్య కళాశాలలో ఎండీ (జనరల్ ఫిజీషియన్) కోర్సు పూర్తిచేశారు. అంతేగాక తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 'సూపర్ స్పెషాలిటీ ఇన్ ఎండోక్రైనాలజీ' కోర్సు చదివి, అక్కడే ఎండోక్రైనాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొంతకాలం పనిచేశారు.

షుగర్ వ్యాధిపై పుస్తకం..

డయాబెటీస్, థైరాయిడ్, ఇతర హార్మోన్లకు సంబంధించిన సమస్యలపై పలు పరిశోధనలు చేసిన డాక్టర్ అశోక్ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో పరిశోధనా పత్రాలను సమర్పించి ప్రశంసలు అందుకున్నారు. 'సంజీవని ఆరోగ్య జాగృతి' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల షుగర్ వ్యాధిపై తెలుగు, ఇంగ్లీషులో రెండు పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ పుస్తకాల్లో షుగర్ బాధితులు ఆనందంగా జీవించేందుకు తేలిక మార్గాలను వివరించారు. వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వచ్చిన వారు ఎలా అధిగమించాలి.. లాంటి విషయాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో పుస్తకంలో వివరించారు.


తెలుగు, ఇంగ్లీషులో వెలువరించిన పుస్తకాలు



సామాన్యుల కోసమే పుస్తకం..

– డాక్టర్ అశోక్ వెంకటనర్సు, పుస్తక రచయిత

ప్రస్తుత సమాజంపై డయాబెటీస్ (షుగర్) వ్యాధి అత్యంత ఆర్థిక భారాన్ని మోపుతోంది. డయాబెటిస్ బాధితులు వారి కుటుంబసభ్యులు వ్యాధి గురించి అవగాహన పెంచుకుంటే సుఖమయ జీవితాన్ని అనుభవించవచ్చు. అందుకోసమే ఈ పుస్తకాన్ని వెలువరించాను. డయాబెటీస్ వ్యాధికి కారణాలు, లక్షణాలు, నిర్ధారణ, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు, ముఖ్యంగా ఆహారం, వ్యాయామం, వ్యాధివల్ల వచ్చే సమస్యలను, నివారణ చర్యలు ఈ పుస్తకంలో ఉన్నాయి.

వృత్తి ఫొటోగ్రఫీ, ప్రవృత్తి సేకరణ

పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపుల సేకరణలో హరిచరణ్

నిజామాబాద్ కల్చరల్ (నిజామాబాద్‌అర్బన్) :

దాదాపు మూడు దశాబ్దాలుగా దేశ, విదేశాలకు చెందిన పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపులను సేకరిస్తూ తన అభిరుచిని చాటుకుంటున్నాడు జిల్లాకేంద్రంలోని కోటగల్లి మైసమ్మవీధికి చెందిన హరిచరణ్.. వృత్తి ఫొటోగ్రఫీ అయినా చరిత్రకు సంబంధించిన పురాతన నాణేలు, కరెన్సీ, స్టాంపులను సేకరిస్తున్నాడు. హరిచరణ్ చిన్ననాటి నుంచే స్టాంపుల సేకరణలో ఆసక్తి పెంచుకున్నాడు. బాలభారతి పత్రికలో వచ్చిన 'స్టాంపుల సేకరణలో చిన్నపిల్లలు' వ్యాసం చదివి స్ఫూర్తి పొందానంటున్నాడు. 1992 నుంచి నాణేలు, కరెన్సీ, స్టాంపులు సేకరించడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఫొటోగ్రఫీపై మక్కువతో ఆ వృత్తిని ఎంచుకున్నాడు. ఇప్పటివరకు రూ. 3లక్షల వరకు వెచ్చించి దేశ, విదేశాల కరెన్సీ, స్టాంపులు సేకరించాడు.



హరిచరణ్ సేకరించిన నాణేలు, పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శన (ఫైల్)

విదేశాల్లోని బంధువుల ద్వారా సేకరణ..


నాలుగు వందల ఏళ్లనాటి రాగి నాణేలు, ఈస్ట్‌ఇండియా కంపెనీ, బ్రిటీష్, నిజాం, గోల్కొండ నవాబులు, ఔరంగజేబు పాలనలో కొనసాగిన నాణేలను సేకరించాడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చెలామణిలో ఉన్న కరెన్సీ సైతం సేకరించాడు. 1947లో మహాత్మా గాంధీ బొమ్మతో విడుదల చేసిన తపాల స్టాంపులు, నైజాం, బ్రిటీష్ కాలం నాటివి, వివిధ విదేశాల్లోని స్టాంపులు కూడా సేకరించాడు. సౌదీ, సింగపూర్, ఫిలిప్పీన్స్, యూఎస్, ఈజిప్టు, జోర్డాన్, కంబోడియా, బంగ్లాదేశ్, బూటాన్, శ్రీలంక, ఇండోనేషియా, ఒమన్, ఇరాన్, అఫ్ఘనిస్తాన్, కతర్, బెహరాన్, ఇరాక్, నేపాల్, జుగస్లేవియా, పాకిస్తాన్ ఇలా పలు దేశాలకు సంబంధించిన పాతనోట్లు, కొత్త నోట్లు సేకరిస్తూనే ఉన్నాడు.



వీటన్నింటిని దేశ, విదేశాల్లో ఉన్న తన మిత్రులు, బంధువుల ద్వారా సేకరించానంటున్నాడు హరిచరణ్. ప్రస్తుతం తన వయస్సు 40 సంవత్సరాలు అని తన సేకరణ ప్రయాణాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉంటానంటున్నాడు. వీటిని పలు పాఠశాలతోపాటు వివిధ చోట్ల ప్రదర్శించి విద్యార్థులను, ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ఎప్పటికైన గుర్తింపు లభిస్తుందని, గిన్నిస్ బుక్‌లో చోటు పొందాలనే విశ్వాసంతో ఈ సేకరణ చేపడుతున్నానంటున్నాడు.

కాళేశ్వరంతో సస్యశ్యామలం..

- ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



జిల్లాలో సాగునీటికి ఏండ్ల సంది రైతులు అనేక కష్టాలు పడ్డారు. బోర్లు తవ్వించి నష్టపోయారు. గోదావరి నీళ్లు వస్తయన్న మాటే గానీ.. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతం గురించి అవగాహన ఉన్న సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. జిల్లాలో లక్షా 84 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. 22వ ప్యాకేజీలో మిస్ అయిన కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్, సీతాయిపల్లి, మేడిపల్లి, చిన్నాపూర్, గండివేట్ , వెంకటాపూర్, ముదెళ్లి, వెల్లుట్ల, అన్నాసాగర్ తదితర గ్రామాలను కూడా చేర్చాలి. కాటేవాడి తండా ముంపునకు గురవుతున్నందున నష్టపోయే రైతులందరికీ తగిన న్యాయం చేయాలి. రైతులకు మంచి పరిహారం ఇవ్వాలి. అసైన్డ్ భూములు ఉంటే వాటికీ కూడా పరిహారం ఇవ్వాలి. గిద్దె గ్రామం కింది వైపు నుంచి వెళుతుందని, దీనివల్ల రైతులకు ప్రయోజనం లేదని దాన్ని గ్రామం పై భాగం నుంచి మళ్లించాలి.

జిల్లాకు ఎంతో ప్రయోజనం..

- హన్మంత్‌షిందే, జుక్కల్ ఎమ్మెల్యే



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి జిల్లాకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు, శ్రీరాంసాగర్ నుంచి జిల్లాలోని మిగతా ప్రాంతాలకు మేలు జరుగుతుంది. సీఎం కేసీఆర్ జిల్లా గురించి ఉన్న అవగాహనతోనే ప్రణాళిక రూపొందించారు. 22వ ప్యాకేజీ ద్వారా నిజాంసాగర్, పెద్దకొడప్గల్, బిచ్కుంద మండలాల్లోని 40 వేల ఎకరాల ఆయకట్టుకు మేలు జరుగుతుంది. నల్లవాగుకు 5 టీఎంసీలు కేటాయిస్తే జుక్కల్ నియోజకవర్గానికి మరింత ప్రయోజనం. సాగునీరు అందితే రైతులే కాదు కూలీలకూ ఉపాధి దొరుకుతుంది. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది.

రీ డిజైన్‌తో జిల్లాకు మేలు జరిగింది..

- దఫేదార్ రాజు, జడ్పీ చైర్మన్



ప్రాజెక్టుల రీడిజైన్‌తో జిల్లాకు ఎంతో మేలు జరిగింది. ముఖ్యంగా ఎడారిగా మారిన నిజాంసాగర్ ఆయకట్టుకు మల్లన్నసాగర్ ద్వారా నీరందించే అవకాశం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ ద్వారా ఇతర ప్రాంతాలకు నీరు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా జిల్లా అంతటికి మేలు జరుగుతోంది. ముంపు రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుంది. ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రాజెక్టులు పూర్తయితే రైతులందరికీ ప్రయోజనం కలుగుతుంది. పంటలకు సాగు నీరందుతుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి.

రాజకీయాలకతీతంగా సహకరించాలి..

– ఎంకే ముజీబొద్దిన్, డీసీఎంఎస్ చైర్మన్



జిల్లాకు మేలు చేకూర్చే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టడానికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. గతంలో పర్యావరణ అనుమతులు పొందకుండానే ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలుపెట్టడం వల్లే సమస్యలు ఎదురయ్యాయి. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అన్ని అనుమతులు పొందడం ద్వారా ప్రాజెక్టులకు ఆటంకాలు లేకుండా కార్యక్రమాలు చేపడుతోంది. ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. గతంలో కరెంటు కష్టాలు ఉండేవి. కరెంటు సమస్యను అధిగమించాం. సాగునీరందితే కరెంటు అవసరం కూడా తగ్గుతుంది. ప్రాజెక్టును వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలి.

వైఎస్సార్ కలల ప్రాజెక్టు..

- జమునా రాథోడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు



కామారెడ్డి ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకువచ్చి రైతుల సాగునీటి కష్టాలు తీర్చడానికి అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ కామారెడ్డిలో ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. మండలి విపక్ష నేత షబ్బీర్‌అలీ ఈ ప్రాజెక్టు కోసం ప్రయత్నాలు చేశారు. వైఎస్సార్ కలల ప్రాజెక్టును టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టడం అభినందనీయం. మంచి కార్యక్రమం చేస్తున్నపుడు సహకరిస్తాం. భూ నిర్వాసితులు నష్టపోకుండా వారికి ప్రభుత్వం తగు పరిహారం అందించి ఆదుకోవాలి.

అభిప్రాయ సేకరణ వాయిదా వేయాలి..

- పస్య పద్మ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : పర్యావరణ పరిరక్షణ చట్టం సవరణల ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. ప్రాజెక్ట్ పనుల మీద రిపోర్టు తయారు చేసి ముందుగా ప్రజల ముందు పెట్టాలి. ప్రాజెక్ట్ నిర్వాసితులకు 30 రోజుల ముందు పర్యావరణ ప్రభావ నివేదికను అందించాలి. కానీ ఇవేవీ జరగలేదు. అందుకే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి. నివేదిక ముసాయిదా తెలుగులో లేదు. సారంశం మాత్రమే తెలుగులో వెబ్‌సైట్‌లో పెట్టారు. అధ్యయన ప్రాంతాల గురించి శాస్త్రీయ సమాచారం లేదు. ఈ ప్రాజెక్ట్‌లో జరిగే పర్యావరణ పరిణామాల మీద అంచనాలు లేవు. 13 జిల్లాలోని 1527 గ్రామాలు వాటిలోని 6968 కుటుంబాలు ప్రాజెక్టు వల్ల నష్టపోయాయని అని నివేదిక చెబుతోంది. ఆయా కుటుంబాల వివరాలు నష్టపరిహారం, పునారవాసం గురించిన వివరాలు లేవు. ముసాయిదా ప్రజలకు అందుబాటులో, అర్థమయ్యే తెలుగుభాషాలో పూర్తి వివరాలతో ప్రజల ముందు ఉంచడానికి సమయం పడుతుంది. కాబట్టి ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి.

కాళేశ్వరంతో ప్రయోజనం

- ప్రజాభిప్రాయ సేకరణలో ఏకాభిప్రాయం
- భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేయాలి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు
- ప్రాజెక్టు త్వరగా నిర్మించాలని వినతులు


కలెక్టర్, జేసీలతో కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు


వినతిపత్రం ఇస్తున్న గర్గుల్ గ్రామస్తులు

సాక్షి, కామారెడ్డి :

సాగునీటి కోసం దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేస్తున్న జిల్లా రైతాంగానికి మేలు చేకూర్చే కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని, ప్రాజెక్టు నిర్మాణంతో భూములు కోల్పోయే రైతాంగానికి న్యాయం చేయాలని బుధవారం కామారెడ్డిలో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో పాల్గొన్నవారంతా ముక్తకంఠంతో కోరారు. కామారెడ్డి పట్టణ సమీపంలోని దేవునిపల్లి శివారులో గల లక్ష్మీదేవి గార్డెన్‌లో కలెక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీకి సంబంధించిన ఎస్ఈ వేణు, ఈఈ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెలే హన్మంత్‌షిందే, జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దిన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు కిష్టాగౌడ్, చంద్రారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నంద రమేశ్, గంద్ర మధుసూధన్‌రావ్, రాజేశ్వర్‌రావ్, గ్యార లక్ష్మి, ఎంపీపీలు మంగమ్మ, సుదర్శన్, ఏఎంసీ చైర్మన్లు రాజమణి, అమృతరెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్యాంరావ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో 75 మంది మాట్లాడగా అందరూ దాదాపు ప్రాజెక్టును నిర్మించాలని కోరారు. 106 మంది వినతిపత్రాలు అందించారు. కాగా టీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల నేతలు ప్రాజెక్టును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు వల్ల జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయితే భూసేకరణ సందర్భంలో భూములు కోల్పోయే రైతులకు పూర్తి న్యాయం జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

రిజర్వాయర్ల ముంపుపై స్పష్టత ఇవ్వాలి..

- చంద్రశేఖర్, సీపీఎం జిల్లా కార్యదర్శి, కామారెడ్డి



కామారెడ్డి రూరల్ /కామారెడ్డి క్రైం : ప్రాజెక్ట్ నిర్మాణానికి సీపీఎం అనుకూలమే. రైతులకు మేలు జరిగే పనులను సమర్థిస్తాం. అయితే ప్రాజెక్ట్‌కు సంబంధించి రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూములపై స్పష్టత ఇవ్వాలి. 2013 చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి. జిల్లాలో 3,100 ఎకరాల భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూములివ్వాలి. వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు నష్టపరిహారం ఇవ్వాలి. జిల్లాలో డీపీఆర్ ఇవ్వకుండా రైతులకు, ప్రజాసంఘాలకు అఖిలపక్ష పార్టీల నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ముందే ఇచ్చి అవగాహన సదస్సుకు పిలిస్తే బాగుండేది. డీపీఆర్‌ను తెలుగులో ఉంచి అందజేయాలి.

కష్టాలు తీరుతాయి..

- పడిగెల రాజేశ్వర్, జెడ్పీటీసీ సభ్యుడు, సదాశివనగర్



కామారెడ్డి రూరల్ /కామారెడ్డి క్రైం : కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు పూర్తయితే మా ప్రాంతంలోని రైతుల కష్టాలు తీరుతాయి. గతంలో వర్షాలు పడితేనే పంటలు పండినట్టు, లేకుంటే ఎండినట్టు. వణ్యప్రాణులకు కూడా నీరు దొరికే పరిస్థితి లేదు. వర్షం మీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నం. బోర్లు ఎండిపోయి కరెంట్ లేక ఎన్నో సందర్భాల్లో పంటలు నష్టపోయినం. పంటలు పండక ఊర్లల్లో నుంచి యువకులు, రైతులు గల్ఫ్‌బాట పట్టారు. మా ప్రాంతానికి ప్యాకేజీ 22 రావడమే అదృష్టం. రైతుల కష్టాలు తీర్చుతున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

రైతుల కళ్లల్లో ఆనందం చూస్తాం..

- సంపత్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్



కామారెడ్డి రూరల్ /కామారెడ్డి క్రైం : మా లింగంపేట మండలంలో పనులు పూర్తయితే మోతె ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని 29వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతుంది. గ్రామాలన్నీ సస్యశ్యామలం అవుతాయి. మోతె ప్రాంతం కరువు పీడిత ప్రాంతమైనందున ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామాల్లోని చెరువుల్లోకి సమృద్ధిగా నీరు వస్తుంది. దీంతో చెరువు కట్టల వెంబడి ఈత చెట్లను నాటుకోవచ్చు. గౌడ కులస్తులకు ఉపాధి పెరుగుతుంది. మత్స్య పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతుంది. అన్ని రకాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉపయోగకరంగానే ఉంటుంది. పనులు వేగవంతవం చేసి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలి.

నిజాంసాగర్‌కు సమృద్ధిగా నీరు..

- సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు, బాన్సువాడ



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : బాన్సువాడ ప్రాంతంలోని ఆరు మండలాలు నిజాంసాగర్ ప్రాజెక్ట్‌పైనే ఆధారపడి ఉన్నాయి. కర్ణాటకలో అక్రమ ప్రాజెక్ట్‌లు నిర్మించడంతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిండడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులతో నిజాంసాగర్‌కు సంవృద్ధిగా నీరు వస్తుంది. దీంతో ఈ ప్రాంతంలో రెండు పంటలు పండుతాయి. 4,700 ఎకరాలకు లాభం చేకూరుతుంది. అడ్డుకునేందుకు సాకులు చెబుతు కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలి.

ఫలితం ప్రశ్నార్థకమే..

- శ్రీధర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఇంజనీర్, భిక్కనూరు



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : ఈ ప్రాజెక్ట్ పనులు పర్యావరణ అనుమతుల కోసం 12 ఏళ్లుగా ఆగిపోయాయి. కామారెడ్డి ఎత్తైన ప్రాంతం. అంత దూరం నుంచి కామారెడ్డికి నీళ్లు తీసుకురావడమంటే పర్యావరణానికి కచ్చితంగా హాని ఉంటుంది. దీనికంటే చిన్ననీటి వసతులను మెరుగుపర్చుకోవడం ఉత్తమం. బడ్జెట్‌లో 22 ప్యాకేజీ పనుల విషయంలో ఒక్కో ఎకరానికి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలు ఖర్చువుతోంది. ఇంత ఖర్చుపెట్టి పనులు పూర్తి చేస్తే ఫలితం ఏ విధంగా ఉంటుందో కూడా ప్రశ్నార్థకమే. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టడం కూడా వృథా కావచ్చు. ప్రాజెక్ట్ పనులు ఇప్పట్లో పూర్తవుతాయనే నమ్మకం లేదు.

ఎకరాకు రూ.12 లక్షలు చెల్లించాలి..

- నారాయణ్‌రావు, రైతు బ్రహ్మాజివాడి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.12 లక్షలు చెల్లించాలి. ఎత్తిపోతల పథకం ద్వారా కామారెడ్డి ప్రాంతానికి 200 టీఎంసీల నీరు రావడం సంతోషకరం. కామారెడ్డి ప్రాంతం ఎత్తైన ప్రదేశంలో ఉంది. ఇక్కడికి కాళేశ్వరం నుంచి నీరు తీసుకురావడంతో ఈ ప్రాంతమంతా సాగునీరంది పంటలు బాగా పండుతాయి.

జిల్లా అభివృద్ధి చెందుతుంది..

- డాక్టర్ వి.శంకర్, తెరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కామారెడ్డి రూరల్/కామారెడ్డి క్రైం : తెలంగాణలో గోదావరి, కృష్ణా నదులు పారుతున్నా.. రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేపట్టడం సంతోషకరం. సాగునీరందితే రైతులతో పాటు కూలీలు, ఇతర వృత్తుల వారికి మేలు జరుగుతుంది. తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుంది. భూములు కోల్పోయే రైతులకు సంతృప్తికరమైన పరిహారం అందించాలి.